**జర్నలిస్టులు కావలెను**

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.



APTEL /25/A2478

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

గుంటూరు | సంపుటి : 02 | సంచిక : 260 | మంగళవారం 02- 06 - 2026 | పేజీలు : 4 | వెల. 2/-



**రిపోర్టర్లు కావలెను**

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


# గల్ఫ్ దేశాలతో సరికొత్త వానిజ్య ఒప్పందం..

## భారతీయ కార్మికులు, రైతులు, ఎంఎస్ఎంఈ లకు ప్రయోజనం

**జూన్ 01 (క్రైమ్ కౌంటర్ న్యూస్):**జూన్ 1 నుంచి 'భారతదేశం–ఒమన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం' అమలులోకి వచ్చింది. కొత్త మార్కెట్లను అవకాలశాలను ఏర్పరిచి, ఉద్యోగాల కల్పనను వేగవంతం చేయడం ద్వారా భారతదేశంలోని విద్యార్థులు, చేతివృత్తుల వారు, మహిళలు, రైతులు, మత్స్యకారులు, ఎంఎస్ఎంఈల (సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల) శ్రేయస్సు కోసం ప్రపంచవ్యాప్తంగా మార్గాలను సృష్టించాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పంలో ఇదో చారిత్రాత్మక మైలురాయి.

దాదాపు 7 లక్షల మంది భారతీయులు నివసిస్తున్న ఒమన్‌తో భారత్ కు బలమైన ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలున్నాయి. అక్కడి వ్యాపార కుటుంబాలలో కొందరి మూలాలు 200–300 సంవత్సరాల నాటివి. ఒమన్ నుంచి భారతదేశానికి వచ్చే విదేశీ నగదు ఏటా సుమారు 2 బిలియన్ డాలర్లుగా ఉంది, అలాగే 6,000 పైగా భారతీయ సంస్థలు అక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి.

ఇరు దేశాల మధ్య కుదిరిన సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (సీఈపీఏ), ఆర్థిక మరియు వ్యూహాత్మక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది. ఇది భారత ఎగుమతులలో 99.38 శాతాన్ని కవర్ చేస్తూ, ఒమన్‌లోని 98% టారిఫ్ లైన్లలో (ఉత్పత్తులపై) తక్షణమే 100 శాతం పన్ను రహిత మార్కెట్ అవకాశాన్ని కల్పిస్తుంది. సీఈపీఏ ఒప్పందానికి ముందు కేవలం 15.3 శాతం భారతీయ ఎగుమతులు మాత్రమే ఒమన్‌లోకి పన్ను రహితంగా ప్రవేశించడానికి అనుమతి ఉండేది. దానితో పోలిస్తే ఇది చాలా పెద్ద మార్పు. ప్రస్తుతం ఒమన్‌లో 5 శాతం దిగుమతి పన్నును ఎదుర్కొంటున్న సుమారు 3.64 బిలియన్ డాలర్ల విలువ కలిగిన భారతీయ వస్తువులు, ఇప్పుడు అక్కడ మరింత పోటీని తట్టుకుని నిలబడగలుగుతాయి.

భారతదేశంలోని ఎంఎస్ఎంఈ లకు ఈ ఒప్పందం విప్లవాత్మకమైనది కావచ్చు, ఎందుకంటే సీఈపీఏ ద్వారా లాభం పొందే అనేక రంగాలు చిన్న వ్యాపారుల చేతుల్లోనే ఉన్నాయి. ఇనుము ఉ ఉక్కు, వస్త్రాలు, తోలు, ఆటో విడిభాగాలు, పారిశ్రామిక పరికరాలు వంటి రంగాలలో ఎంఎస్ఎంఈ లకు పెద్ద ఎత్తున అంతర్జాతీయ ఆర్డర్లు వచ్చే అవకాశం ఉంది. ఇది ఉత్పత్తి, పెట్టుబడి, ఉపాధిని పెంచుతుంది. పెరుగుతున్న ప్రపంచ అస్థిరతల కాలంలో, ఆర్థిక మందగమనం, పెరుగుతున్న వాణిజ్య అడ్డంకులను ఎదుర్కొంటున్న సాంప్రదాయ దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడానికి మరియు మార్కెట్లను విస్తరించుకోవడానికి భారతీయ ఎగుమతిదారులకు ఈ సీఈపీఏ ఒక కీలకమైన అవకాశాన్ని అందిస్తుంది.

### ఉద్యోగాల సృష్టి

ఈ వాణిజ్య ఒప్పందం భారతదేశంలో ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తున్న వస్త్రాలు ఉ దుస్తులు, తోలు ఉ పాదరక్షలు, ఆహార ప్రాసెసింగ్, సముద్ర ఉత్పత్తులు, రత్నాలు ఉ ఆభరణాలు, కొన్ని ఇంజనీరింగ్ విభాగాలు వంటి శ్రమతో కూడిన రంగాలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది. ఒమన్‌కు వస్త్రాల ఎగుమతులు పెరగడం వల్ల



తిరుపూర్, సూరత్, లూథియానా, పానిపట్, కోయంబత్తూర్, కరూర్, భదోహి, మొరాదాబాద్, జైపూర్, అహ్మదాబాద్ వంటి ప్రధాన కేంద్రాలలో ఉత్పత్తి పెరిగి కొత్త ఉద్యోగాలు వస్తాయి. తమ ఉత్పత్తులకు అంతర్జాతీయంగా డిమాండ్ పెరగడం వల్ల భారత్ లోని చేతివృత్తులవారు, చేనేత కార్మికులు కూడా లబ్ధి పొందుతారు.

భారతదేశంలోని ప్రధాన తోలు, పాదరక్షల కేంద్రాలైన తమిళనాడు, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌తో పాటు మహారాష్ట్ర, పంజాబ్, కర్ణాటక, మధ్యప్రదేశ్ వంటి ప్రాంతాలలో కూడా అనేక ఉద్యోగాలు లభిస్తాయి.

రత్నాలు, ఆభరణాల రంగం కూడా ఈ సీఈపీఏ ఒప్పందం ద్వారా ఉపాధి వృద్ధిని ఎలా వేగవంతం చేస్తుందనే దానికి మరొక ఉదాహరణ.. కట్ అండ్ పాలిష్ చేసిన వజ్రాలు, బంగారం, వెండి ఆభరణాలు, చేతితో చేసే ఆభరణాల తయారీలో భారతదేశానికి ఇప్పటికే బలమైన నైపుణ్యం ఉంది. పన్ను అడ్డంకులు తొలగిపోవడంతో, యూరప్, ఆసియాలోని ప్రత్యర్థులపై భారతీయ ఎగుమతిదారులు స్పష్టమైన ఆధిక్యతను సాధిస్తారు. రాబోయే మూడేళ్లలో ఒమన్‌కు ఎగుమతులు 150 మిలియన్ డాలర్ల వరకు పెరగవచ్చని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇది పశ్చిమ బెంగాల్, తమిళనాడు, మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్‌లలోని ఆభరణాల తయారీ కేంద్రాలలో గణనీయమైన ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని భావిస్తున్నారు.

### రైతులు, మత్స్యకారులు

దేశీయ రైతులను, సున్నితమైన వ్యవసాయ ప్రయోజనాలను కాపాడటానికి.. గోధుమలు, బియ్యం, మొక్కజొన్న, చిరుధాన్యాలు, పాల ఉత్పత్తులు, పండ్లు, కూరగాయలు, వంట నూనెలు, నూనెగింజలు, టీ, కాఫీ, తేనె వంటి ప్రధాన ఉత్పత్తులకు భారత్ ఎటువంటి పన్ను రాయితీలు ఇవ్వలేదు.

అయినప్పటికీ వెన్న, తేనె, స్వీట్ బిస్కెట్లు, గుడ్లు, కొన్ని రకాల మిఠాయి ఉత్పత్తులలో భారతదేశం తన ప్రత్యర్థుల కంటే మెరుగైన పోటీతత్వాన్ని పొందుతుంది. ఇది దేశంలోని వ్యవసాయ ఉత్పత్తుల డిమాండ్‌ను పెంచి, గ్రామీణ ఆదాయాలను పెంచుతుంది.

ఈ ఒప్పందం భారతదేశ 'నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ ఆర్గానిక్ ప్రొడక్షన్' ధృవీకరణను అంగీకరించడానికి, గుర్తించడానికి కూడా వీలు కల్పిస్తుంది. ఇది ప్రధాన ఆహార దిగుమతిదారునిగా ఉన్న ఒమన్‌కు, భారతీయ రైతులు సేంద్రీయ ఉత్పత్తులను విక్రయించడానికి మంచి అవకాశాలను ఇస్తుంది.

సముద్ర ఉత్పత్తులకు కూడా ఇక్కడ భారీ మార్కెటింగ్ అవకాశాలున్నాయి. 2022, 2024 మధ్య కాలంలో ఒమన్ సముద్ర ఉత్పత్తుల దిగుమతి సుమారు 119 మిలియన్ డాలర్లుగా ఉంది. ఇందులో భారతదేశం నుండి దిగుమతులు కేవలం 7.75 మిలియన్ డాలర్లు మాత్రమే, ఇది రొయ్యలు, ఫ్రోజెన్ కటిల్‌ఫిష్ వంటి భారతీయ సముద్ర ఆహార ఎగుమతులకు అపారమైన అవకాశాలను కల్పిస్తుంది. ఎక్కువ శ్రమతో కూడిన ఈ సముద్ర ఉత్పత్తుల పరిశ్రమ చేపల వేట, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, కోల్డ్–చైన్ లాజిస్టిక్స్, ఎగుమతి కార్యకలాపాలలో అదనపు ఉద్యోగాలను సృష్టించే అవకాశం ఉంది.

### ఫార్మా, సాంప్రదాయ వైద్యం

యుఎస్ఎఫ్డీఏ, ఈఎంఏ, యూకే ఎంహెచ్ఆర్ఏ, టీజీఏ వంటి అంతర్జాతీయ నియంత్రణ సంస్థల ఆమోదం పొందిన భారతీయ ఔషధాలకు ఒమన్‌లో 90 రోజులలోపు ఆటోమేటిక్‌గా మార్కెటింగ్ అనుమతి లభిస్తుంది --- ఇది భారతీయ ఫార్మా ఎగుమతిదారులకు ఒక పెద్ద విజయం.

ముఖ్యంగా, ఈ సీఈపీఏ ఒప్పందం భారతదేశ సాంప్రదాయ వైద్య సేవలకు కూడా అవకాశాలను సృష్టిస్తుంది. ఇది సాంప్రదాయ వైద్యంలో ఉమ్మడి పరిశోధనలకు వీలు కల్పిస్తుంది.

### సేవలు, ప్రయాణ సౌలభ్యం

ఈ ఒప్పందంలోని మరో ముఖ్యాంశం సేవలు మరియు కార్మికుల ప్రయాణ

2లో

## సీనియర్ జర్నలిస్ట్ విజయ్ కుమార్ కుటుంబ సభ్యులకు

# ఆర్థిక సహాయం అందించిన నాయకులు,




**ఏలూరు జిల్లా ముదినేపల్లి::::క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి:::** సీనియర్ జర్నలిస్ట్ విజయ్ కుమార్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించిన నాయకులు,సహచర విలేకర్లు విశాలాంధ్ర ముదినేపల్లి మండల విలేకరి వనాబత్తిన విజయ్ కుమార్ వడగాల్పు తగిలి మరణించిన విషయం విధితమే, వారి కుటుంబానికి బాసటగా నిలిచి దశదిన ఆదరణ కూడికి జరుపుటకు గాను పలువురు నాయకులు, సహచర విలేకరులు,అధికారులు, వారికి తోచిన విధంగా ఆర్థిక సహాయం అందించారు. ఆర్థిక సహాయం అందించిన నాయకులైన టీ.డీ.పీ సీనియర్ నాయకులు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి,వారి తనయుడు ఆదిత్య చౌదరి 10,000రూపాయలు,ముదినేపల్లి మండల ఏం.పీ.పీ.రామిశెట్టి 5000 రూపాయలు, టీ.డీ.పీ.డాక్టర్ సెల్ సభ్యులు ఈడుపుగంటి శ్రీనివాస్ 5000 రూపాయలు,దావు నాగరాజు 2000 రూపాయలు,జెనసేన నాయకులు ఏ.ఎన్.బాబు 5000 రూపాయలు, సింగరాయపాలెం మాజీ సర్పంచి బోయిన రామరాజు 2000రూపాయలు,కోమటి విష్ణు వర్ధన్ రావు 2000రూపాయలు,కైకలూరు నియోజక వర్గం లోని ముదినేపల్లి,మండవల్లి,కలిదిండి,కైకలూరు విలేకరులు తమ,తమ వంతుగా మండల ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు,అధికారులు, తమ,తమ వంతుగా విజయ్ కుమార్ కుటుంబ సభ్యులకి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించి విజయ్ కుమార్ ఆదరణ కూడిక దశదిన కార్యక్రమం లో పాల్గొని విజయ్ కుమార్ ఫోటో కి ఘన నివాళులు అర్పించారు





గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న క్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

## గల్ఫ్ దేశాలతో సరికొత్త వాణిజ్య ఒప్పందం: భారతీయ కార్మికులు, రైతులు, ఎంఎస్ఎంఈ లకు ప్రయోజనం

సౌలభ్యానికి సంబంధించింది. వృత్తిపరమైన సేవలు, కంప్యూటర్, ఐటీ సేవలు, విద్య, ఆరోగ్య సంరక్షణ, పర్యాటకం, పరిశోధన, అభివృద్ధి, పర్యావరణ సేవలు వంటి భారతదేశానికి ప్రధాన ఎగుమతి ఆసక్తి ఉన్న రంగాలలో ఒమన్ వాణిజ్యపరంగా అర్థవంతమైన హామీలను ఇచ్చింది. అకౌంటింగ్, ఇంజనీరింగ్, మెడిసిన్, నిర్మాణం, విద్య, కన్సల్టింగ్ వంటి రంగాలలోని భారతీయ నిపుణులు మెరుగైన మార్కెట్ అవకాశాల ద్వారా ప్రయోజనం పొందుతారని భావిస్తున్నారు. మరీ ముఖ్యంగా, భారతీయ నిపుణులు, కార్మికుల కోసం ఒమన్ మెరుగైన ప్రయాణ నిబంధనలకు అంగీకరించింది. కంపెనీల అంతర్గత బదిలీదారులు, ఒప్పంద సేవా సరఫరాదారులు నాలుగు సంవత్సరాల వరకు అక్కడ ఉండటానికి అనుమతి లభిస్తుంది, అలాగే వ్యాపార సందర్శకులు, స్వతంత్ర నిపుణులకు తాత్కాలిక ప్రవేశ నిబంధనలు సులభతరం చేస్తారు. కంపెనీల అంతర్గత బదిలీదారుల పరిమితిని ఒమన్ 20 శాతం నుంచి 50 శాతానికి పెంచింది.

అభివృద్ధి చెందిన దేశాలతో వాణిజ్య ఒప్పందాలపై సంతకాలు చేయడానికి మోదీ ప్రభుత్వం తీసుకుంటున్న చొరవ, ప్రతి భారతీయుడి జీవితాన్ని మెరుగుపరచాలనే ప్రధానమంత్రి సంకల్పంలో భాగమే.

ఒమన్‌తో కుదిరిన ఈ ఒప్పందం, వాణిజ్యం అనేది వృద్ధికి, ఉద్యోగాల కల్పనకు, భాగస్వామ్య శ్రేయస్సుకు శక్తివంతమైన సాధనమని గుర్తుచేస్తుంది. విభజనలు, రక్షణాత్మక విధానాలు పెరుగుతున్న ప్రపంచంలో, నూతన, ఆత్మవిశ్వాసంతో కూడిన భారత్ తన చుట్టూ గోడలు కట్టుకుని వెనక్కి తగ్గదని ప్రధానమంత్రి మోదీ స్పష్టమైన సందేశాన్ని ఇస్తున్నారు. ఇది భాగస్వామ్యాలు, పోటీతత్వం, ప్రపంచవ్యాప్త భాగస్వామ్యం ద్వారా మరింత పైకి ఎదుగుతుంది.

(రచయిత: పీయూష్ గోయల్, కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ మంత్రి)

## డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని దళిత బహుజన పార్టీ వినతి



**చీరాల, జూన్ 1 (క్రైమ్ కౌంటర్):** చీరాల పట్టణం పెద్ద మసీదు ప్రాంతాల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని దళిత బహుజన పార్టీ నాయకుడు షేక్ జిలాని చీరాల మున్సిపల్ కమిషనర్ డానియల్ జోసఫ్ ను కోరారు. ఈ మేరకు సోమవారం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ నేపథ్యంలో డ్రైనేజీ కాలువకు తక్షణమే మూత ఏర్పాటు చేసి, పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా సమస్యను అత్యవసరంగా పరిష్కరించి ప్రమాదాలను నివారించాలని విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని డ్రైనేజీలు సక్రమంగా లేకపోవడం, మురుగునీరు రోడ్లపైకి చేరడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతిపత్రంలో పేర్కొన్నాడు. మురుగునీటి నిల్వ కారణంగా దుర్వాసనతో పాటు దోమల వ్యాప్తి పెరిగి ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు అవసరమైన మరమ్మతు పనులు చేపట్టాలని కోరాడు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశాడు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ టీడీపీ నేత నాయుడును పరామర్శించిన జేసీ ప్రభాకర్ రెడ్డి,!!




**పెద్దవడుగూరు జూన్ 01 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** పెద్దవడుగూరు మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు నాయుడు ఇటీవల గుత్తి రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆయన అనంతపురంలోని సవేరా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న తాడిపత్రి మున్సిపల్ చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకులు జేసీ ప్రభాకర్ రెడ్డి బుధవారం ఆసుపత్రికి చేరుకుని నాయుడును పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం నాయుడుకు అందిస్తున్న వైద్యం గురించి అక్కడి వైద్యులతో జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. ఆయనకు మరింత మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించడం కోసం తక్షణమే హైదరాబాద్‌కు తరలించాలని వైద్యులు, కుటుంబ సభ్యులతో చర్చించి నిర్ణయించారు. ఈ మేరకు నాయుడును మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. నాయుడు త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా జేసీ ప్రభాకర్ రెడ్డి ఆకాంక్షించారు.

# జూన్ 3న బాపట్ల జిల్లా ఫుట్‌బాల్ జట్ల ఎంపికలు



**చీరాల, మే 31 (క్రైమ్ కౌంటర్):** ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలురు, బాలికల సబ్ జూనియర్ మరియు జూనియర్ విభాగాల ఫుట్‌బాల్ జట్ల ఎంపికలను జూన్ 3వ తేదీ బుధవారం నిర్వహించనున్నట్లు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.చీరాలలోని ఎన్.ఆర్. ఓ పి.ఎం. హైస్కూల్ క్రీడా మైదానంలో సాయంత్రం 3.30 గంటలకు ఈ ఎంపికలు జరగనున్నాయి. సబ్ జూనియర్ విభాగంలో 2013 జనవరి నుంచి 2014 డిసెంబర్ మధ్య జన్మించిన బాలురు, బాలికలు, జూనియర్ విభాగంలో 2011 జనవరి నుంచి 2012 డిసెంబర్ మధ్య జన్మించిన క్రీడాకారులు ఎంపికలకు అర్హులని పేర్కొన్నారు.ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు తమ జనన ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు వెంట తీసుకురావాలని నిర్వాహకులు సూచించారు.ఈ విషయాన్ని బాపట్ల జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. విజయ్ కుమార్, సమ్మర్ ఫుట్‌బాల్ క్యాంప్ ఇన్‌చార్జ్ బోనిగల ప్రేమయ్య, ఎన్. బాలశౌరి, యు. ప్రసన్న కుమార్ వెల్లడించారు. పూర్తి వివరాల కోసం 9866802309, 9502353092 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## జాతీయ రహదారిపై లారీలో అగ్నిప్రమాదం తృటిలో తప్పిన పెను ప్రమాదం



**పెద్దవడుగూరు జూన్ 01 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం మిడుతూరు సమీపంలో 44వ నెంబర్ జాతీయ రహదారిపై సోమవారం ఉదయం ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. హైదరాబాద్ నుండి బెంగళూరుకు బ్రీజర్ ఖాళీ సీసాల లోడుతో వెళ్తున్న ఒక లారీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రయాణంలో ఉండగానే మంటలను గమనించిన లారీ డ్రైవర్ రషీద్ అప్రమత్తమై, వెంటనే వాహనాన్ని నిలిపివేసి పోలీసులకు సమాచారం అందించారు.రంగంలోకి దిగిన పోలీసులు తక్షణమే అగ్నిమాపక శాఖ అధికారులను అప్రమత్తం చేశారు. ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని శ్రమించి మంటలను పూర్తిగా అదుపు చేశారు. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ రషీద్‌కు స్వల్ప గాయాలయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సకాలంలో స్పందించి చర్యలు చేపట్టడంతో ఒక పెద్ద ప్రమాదం తప్పిందని, ప్రయాణికులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## తాడిపత్రిలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జేసీ అశ్మిత్ రెడ్డి,!!



**తాడిపత్రి జూన్ 01 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** తాడిపత్రి పట్టణంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. పట్టణంలోని శ్రీరాములు పేట, సుంకులమ్మ పాలెం ప్రాంతాలలో స్థానిక శాసనసభ్యులు జేసీ అశ్మిత్ రెడ్డి స్వయంగా పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వృద్ధులు, వికలాంగులు, ఇతర లబ్ధిదారులతో ముచ్చటించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందేలా చూస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సచివాలయ సిబ్బందితో పాటు కూటమి పార్టీలైన టీడీపీ, జనసేన, బీజేపీకి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, జేసీ అభిమానులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## ఎరువుల ధరల పెంపునకు నిరసనగా పెద్దవడుగూరు సచివాలయం వద్ద జీవో కాపీల దహనం,!!

**పెద్దవడుగూరు జూన్ 01 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** కాంప్లెక్స్ ఎరువుల ధరలను అమాంతంగా పెంచడాన్ని నిరసిస్తూ పెద్దవడుగూరులోని ఒకటి, రెండు సచివాలయాల వద్ద సోమవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ఉధృత నిరసన చేపట్టారు. పెంచిన ధరలకు సంబంధించిన ప్రభుత్వ జీవో కాపీలను సచివాలయం ఎదుట తగులబెట్టి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దస్తగిరి మాట్లాడుతూ.. పెట్టుబడి ఖర్చులు పెరిగి ఇప్పటికే అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతాంగంపై, ఎరువుల ధరలను అమాంతం పెంచి ప్రభుత్వం మరింత భారం మోపడం దుర్మార్గమన్నారు. తక్షణమే పెంచిన ధరలను తగ్గించి రైతులకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులతో పాటు స్థానిక రైతులు శ్రీరాములు రెడ్డి, మస్తాన్, రమేష్ బాబు, ఆదినారాయణమ్మ, నారాయణరెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 7వ తేదీన మాచర్లలో మెగా పాటల పోటీలు.





**క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల పులిమెల మాణిక్యం.**పల్నాడు జిల్లా,మాచర్ల డాక్టర్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 80వ జయంతిని పురస్కరించుకొని డాక్టర్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కళాపరిషత్ మాచర్ల వారి ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో తెలుగు సినిమా పాటల పోటీలు నిర్వహించడం జరుగుతుంది.ఈపోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి రూ.12000/-లు, ద్వితీయ బహుమతి రూ.8000/-లు, తృతీయ బహుమతి రూ.5000/-లు,5కన్సోలేషన్ బహుమతులు ఒక్కొక్కరికి రూ.1000/-ల చొప్పున అదేవిధంగా ఎంపికైన మిగిలిన అభ్యర్థులకు ఒక్కొక్కరికి రూ. 500/- చొప్పున అందజేయడం జరుగుతుంది.ఈ పోటీలలో పాల్గొనదలచిన అభ్యర్థులు జూన్ 7వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి ప్రారంభమయ్యే ఎంపిక ప్రక్రియకు హాజరై తమ పేర్లను నమోదు చేసుకోవాలి.

డాక్టర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం కళాపరిషత్ మాచర్ల.

పూర్తి వివరాలకు

మాగులూరి రాంబాబు 9505453457,

పఠాన్ జాన్ ఖాన్

9573786029 నెంబర్లను సంప్రదించవచ్చు.

## ఘనంగా కోమటికుంట జానీ పుట్టినరోజు వేడుకలు



**: క్రైంకౌంటర్ కోటేశ్వరరావు బెల్లంకొండ న్యూస్ :** బెల్లంకొండ మండలం ఐటీడీపీ అధ్యక్షుడు సోషల్ మీడియాలో అనేక సేవలు అందించిన మైనారిటీ సోదరుడు కోమటికుంట షేక్ జానీ బాషా జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన తన గురువు నియోజకవర్గ సీనియర్ నాయకులు కంచేటి సాయిబాబు తదితరులు

## డీఎస్సీ దొడ్డిదారిలో ఉద్యోగాలు కల్పించిన కూటమి ప్రభుత్వం... వైసిపి నాయకులు.



క్రోసూరు.. మెగా డీఎస్సీ పేరుతో కూటమి ప్రభుత్వం దగా చేసిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ కార్యదర్శి గార్లపాటి దాసు పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చిలక శ్రీకాంత్ అన్నారు. సోమవారం రోజులలోని పార్టీ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. ఎన్నికల ముందు నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి. ఉ ద్యోగం వచ్చేంతవరకు చదువుకున్న నిరుద్యోగులకు నెలకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిన చంద్రబాబు నిరుద్యోగులను వెన్నుపోటు పొడిచారని వారు అన్నారు. డీఎస్సీలో ఉద్యోగాలను అమ్ముకొని స్పోర్ట్స్ కోటాలో అనర్హులకు ఉద్యోగాలు ఇచ్చి అర్హులైన యువత భవిష్యత్తును నాశనం చేశారని అన్నారు. కోటమీ ప్రభుత్వంకు సిద్ధ శుద్ధి ఉంటే సిబిఐతో వెంటనే విచారణ చేయించి నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలన్నారు లేనిచో నిరుద్యోగుల తరుపున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు ఆధ్వర్యంలో న్యాయపోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కోసూరు ఎంపీటీసీ 1 చిలక ప్రసన్న రవికుమార్ పాల్గొన్నారు.

## చిన్నగంజాం కేసుల బదిలీకి చీరాల బార్ అసోసియేషన్ వ్యతిరేకం




చీరాల, జూన్ 1 (క్రైమ్ కౌంటర్): చీరాల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో చీరాల న్యాయస్థాన పరిధిలోని చిన్నగంజాం మండలానికి చెందిన సివిల్, క్రిమినల్ కేసులను పర్చూరు కోర్టుకు బదిలీ చేయాలనే ప్రతిపాదనను సభ్యులు తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు.సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ చిన్నగంజాం మండలంలో 11 గ్రామాలు ఉండగా, అధిక శాతం ప్రజలు వ్యవసాయం, చేపల వేట, రోజువారీ కూలీ పనులపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు న్యాయసేవలు సులభంగా అందుబాటులో ఉండేలా చీరాల కోర్టు సమీపంలో ఉండటం ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు.

ప్రస్తుతం చిన్నగంజాం మండల పరిధిలోని కేసులను పర్చూరు కోర్టుకు బదిలీ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయనే వార్తలతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. చిన్నగంజాం నుంచి చీరాల కోర్టుకు బస్సు, రైలు సౌకర్యాలు ఉండటంతో పాటు కేవలం 20 కిలోమీటర్ల దూరమే ఉందని, అదే పర్చూరు కోర్టుకు వెళ్లాలంటే సుమారు 60 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తుందని వివరించారు. కొంతమంది వ్యక్తుల స్వార్థపూరిత ప్రయోజనాల కోసం ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం అన్యాయమని చిన్నగంజాం మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. “అన్యాయం జరిగితే కోర్టును ఆశ్రయిస్తాం. అదే కోర్టుల నిర్ణయాల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలిగితే తమ గోడును ఎవరికి చెప్పుకోవాలి” అని ప్రజలు ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో చిన్నగంజాం మండల ప్రజల ఆందోళనకు చీరాల బార్ అసోసియేషన్ పూర్తి సంఘీభావం ప్రకటిస్తూ, వారి న్యాయమైన డిమాండ్‌కు తమవంతు సహకారం అందిస్తామని సమావేశంలో తీర్మానించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల వేళ..

నంద్యాల, జూన్01: స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వైసీపీ దుష్ట రాజకీయాలకు పాల్పడుతుందని ఆంధ్రప్రదేశ్ రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో అలజడులు సృష్టించి, శాంతి భద్రతలకు భంగం కలిగించేందుకు ఆ పార్టీ నేతలు కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. వైసీపీ నేతల ఉచ్చులో పడకుండా మరింత అప్రమత్తంగా ఉండాలంటూ కూటమిలోని పార్టీ నేతలతోపాటు కార్యకర్తలకు ఆయన స్పష్టం చేశారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి మరియు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు



ది 01 జూన్ 2026. (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్) ప్రతి నెల 1 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో కొనసాగుతోందని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. సోమవారం ఉదయం బాపట్ల మున్సిపాలిటీ పరిధిలోని 33వ వార్డు చంగల్‌రాయుడు తోటలో నిర్వహించిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి తో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు కలిసి ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. దేశంలోనే అత్యధికంగా రూ.4 వేలు పెన్షన్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో రూ.6 వందలు నుంచి రూ.2 వేలు వరకు మాత్రమే పెన్షన్లు అందజేస్తున్నారు. ప్రభుత్వం పెన్షన్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయలేదని గతంలో ప్రతిపక్షాలు చేసిన విమర్శలను ఖండించిన ఆయన, ప్రతి నెల ఒకటో తేదీ ఉదయం 10 గంటలలోపే 98 శాతం పెన్షన్ పంపిణీ పూర్తవుతోందని తెలిపారు. ఈ విజయానికి అధికారులు, సిబ్బంది కృషి కారణమని వారిని ఈ సందర్భంగా అభినందించారు. ప్రతి శాఖ అధికారికి సుమారు 50 ఇళ్లను కేటాయించి ప్రతిష్టాత్మకంగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పెన్షన్ పంపిణీ సందర్భంగా లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి జనగణన, గృహ పథకాలు, ఓటరు వివరాలు తదితర అంశాలపై కూడా జిల్లా కలెక్టర్ గారు లబ్ధిదారులను అడిగి తెలుసుకుంటున్నారని తెలిపారు. నాయకులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే రాష్ట్ర అభివృద్ధిలో మరిన్ని విజయాలు సాధించవచ్చని ఈ కార్యక్రమం నిరూపిస్తోందన్నారు. ప్రతి నెలా అన్ని వార్డుల్లో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు కలిసి పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వితంతువులకు మరియు వయోవృద్ధులకు ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ ఎస్.రాజశేఖర్ బాబు, డిఆర్డీఏ పి డి.బి.సింగయ్య, తహశీల్దార్ షేక్ సలీమా వార్డు సెక్రటరీ, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక కలెక్టరేట్ లో జరిగిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో రిజిస్టర్ అయిన అర్జీలు 132



ది 01 జూన్ 2026. (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్) సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగిన పి జి ఆర్ ఎస్ హాల్ నందు నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట, డి ఆర్ ఓ. జి. గంగాధర్ గౌడ్ తో కలసి అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అర్జీదారుల సమస్యల కు సంబంధిత శాఖల పరిధిలోని వాటిక అక్కడికక్కడే వాటికి పరిష్కార మార్గం చూపగా మరికొన్నిటిని విచారణకు ఆదేశిస్తూ ఆయా శాఖల కు అందజేసి పరిశీలించి పరిష్కరం చూపాలని సంబంధిత శాఖ ల అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్ లో నమోదైన అర్జీలను క్షేత్రస్థాయికి వెళ్లి అర్జీదారులు తో మాట్లాడి పరిష్కరం చేయాలన్నారు. మండల స్థాయిలో అత్యధికంగా అర్జీలు పెండింగ్ లో ఉన్న వాటిని పరిశీలించి పరిష్కరం చేయాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై వ్యక్తిగతంగా ప్రజల అభిప్రాయ సేకరణ చేపడతామన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న పిజిఆర్ఎస్ అర్జీలపై ఆడిట్ చేయాలని ఆదేశించారు. జనగణన ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలన్నారు. ఫారం 6,7,8 పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి యం ఒ హెచ్ ఓ.డాక్టర్ ఎస్.విజయమ్మ, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ ఈ ఆనంతరాజు, సి పి ఓ.ఏ.ఎస్.రాజు, పి డి లు, డ్వామా, మెప్మా, గృహ నిర్మాణ సంస్థ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, విజయలక్ష్మి, పాల్, వెంకటేశ్వర రావు, రాధమాదవి, ఆనంద సత్యపల్, మార్క్ ఫేడ్ డి యం.కరుణశ్రీ, డి సి హెచ్ ఎస్.పద్మావతి, డి టి సి. పరందామ రెడ్డి, జి యం.డి ఐ సి.రామకృష్ణ, పంచాయతీ రాజ్ ఎస్ ఈ.రాజన్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారిణి ఏ.లక్ష్మి, డి ఎస్ ఓ.ఆర్.జమీర్ బాషా, సివిల్ సాప్లై డి యం.శ్రీలక్ష్మి, సి పి ఓ.ఏ.ఎస్.రాజు, డి యల్ డి ఓ.విజయలక్ష్మి, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్, బి.సి. ఎస్ సి. సంక్షేమ శాఖల అధికారులు జయరాములు, రాజాదేబోరా, డి ఎఫ్ ఓ.రవిశంకర్, డి ఈ ఓ.శ్రీనివాస్, డి యల్ డి ఓ.విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి పిలుపు మేరకు ఇంధన వనరుల పరిరక్షణ లో బైక్ పై ప్రయాణం చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

### ప్రతీ పౌరుడు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడటంలో కృషి చేయాలి : జిల్లా కలెక్టర్

ది 01 జూన్ 2026. (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్) ఇందన వనరులను పరిరక్షించుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుతో ప్రతి సోమవారం నేను కేవలం బైక్ మాత్రమే వినియోగిస్తానని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ప్రకటించారు. పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు వినతి పత్రాల ద్వారా తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. సావధానంగా విని వాటికి అక్కడికక్కడే ఆయన పరిష్కార మార్గం చూపారు. తన పరిధిలో లేని కొన్నిటిని పరిశీలన, మరికొన్నిటిని విచారణకు ఆదేశించారు. 132 అర్జీలు నమోదు కాగా, డివిజన్, మండల స్థాయి అధికారులతోనూ కలెక్టర్ వీక్షణ సమావేశం ద్వారా పీజీఆర్ఎస్ పై సమీక్షించారు. పెట్రోల్, డీజిల్ వాహనాల వినియోగాన్ని తగ్గించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన వాహన శ్రేణి సగానికి తగ్గించుకోవడం సాహసోపేతమైన నిర్ణయమని కలెక్టర్ చెప్పారు. పిఎం నిర్ణయం, ఆయన ఇచ్చిన పిలుపు దేశంలో చరిత్రాత్మకమైన రోజుగా అభివర్ణించారు. అదే స్పూర్తితో నేను కూడా ప్రతి సోమవారం కలెక్టరేట్ కు ద్విచక్ర వాహనంపై వస్తానని చెప్పారు. సాధ్యమైతే జిల్లా అధికారులంతా అలా చేయడానికి ప్రయత్నించాలన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సౌర విద్యుత్ వినియోగించాలని, సౌర విద్యుత్ యూనిట్ల స్థాపనకు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారుల తమ గృహాలు, అధికారుల క్వార్టర్స్ లోను సౌర విద్యుత్ పలకలు ఏర్పాటు చేయాలన్నారు. అధికారుల్లో ఎవరైనా ఇప్పటి నుంచి వాహనాలు కొత్తగా కొనదలచిన వారు ఖచ్చితంగా ఎలక్ట్రికల్ కార్లు, బైక్ లు తీసుకోవాలన్నారు. కోవిడ్ నేర్పిన పాఠంతో ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతగా వ్యవహరించాలన్నారు. భవిష్యత్తులో ఇంధన వనరుల సమస్య రాకుండా పొదుపు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి అధికారి తన ఇంటి ముందు ఒక మొక్క నాటాలని కలెక్టర్ చెప్పారు. అలాగే జిల్లాలోని పౌరులంతా విరివిగా మొక్కలు నాటాలన్నారు. ఈ సంవత్సరం ప్రతి ఒక్కరు ఒక్కొక్క మొక్క నాటడం మన బాపట్ల జిల్లా లక్ష్యం అన్నారు. అధికారులు తమ గృహాలు, కార్యాలయాలలో ఏసీలు వినియోగించే సమయంలో కేవలం 25 డిగ్రీలు మాత్రమే ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిజిఆర్ఎస్ లో నమోదైన అర్జీలను క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. ప్రజలకు న్యాయం జరిగేలా అధికారులు పనిచేయాలన్నారు.





ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ఠ, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజును పదవి నుండి బర్తరఫ్ చేయాలి : జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దోవా రమేష్ రాంజీ




**ది 01 జూన్ 2026. (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** రాష్ట్ర ప్రభుత్వం డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజును పదవి నుండి బర్తరఫ్ చేయాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దోవా రమేష్ రాంజీ డిమాండ్ చేసారు. రాష్ట్రంలో కులాలు, మతాల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతూ అహింసవాదాన్ని అనుసరిస్తున్న ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ ఉండి నియోజకవర్గ శాసనసభ్యులు కనుమూరి రఘురామకృష్ణంరాజును డిప్యూటీ స్పీకర్ పదవి నుండి రాష్ట్ర ప్రభుత్వం భర్తరఫ్ చేయాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది దోవా రమేష్ రాంజీ డిమాండ్ చేశారు. సోమవారం రేపల్లె పట్టణంలోని జేబీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రమేష్ రాంజీ మాట్లాడుతూ చర్చిలపై, మత ప్రబోధకులపై, దళిత సమాజంపై విషం చిమ్ముతున్న డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు ఆగడాలను సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన బాధ్యత రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతి వ్యక్తి మీద ఉందని, రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూడవలసిన ఒక వ్యక్తి ఈరోజు సమాజంలో మత ఘర్షణలు లేపటానికి ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో సమాజ విచ్ఛిన్నానికి నాంది పలికడం శోచనీయమన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన ఆర్టికల్ 14, 16 మరియు 25 లు ఈ దేశంలో ఉన్న ప్రతి మతానికి కులానికి స్వేచ్ఛా హక్కులను కల్పిస్తే, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం వాటిని తుంగలో తొక్కే ప్రయత్నం ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు తీసుకెళ్తూ భారతీయ జనతా పార్టీ ఎజెండాను అమలు చేయడానికి రఘురామకృష్ణంరాజును పావుగా ఉపయోగిస్తుందని ధ్వజమెత్తారు. రఘురామకృష్ణంరాజును కట్టడి చేయకుంటే కూటమి ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు. బ్యాంకుల నుండి 3700 కోట్ల రూపాయలు ప్రజా ధనాన్ని దోచుకుని ఒక రాజకీయ నాయకుడిగా రాజ్యాంగ పదవిలో ఉన్నామన్న స్పృహ లేకుండా మతాల మధ్య కులాల మధ్య చిచ్చు పెడుతూ పవిత్రమైన దేవుళ్లను కూడా వ్యంగంగా వెటకారంగా మాట్లాడుతున్న రఘురామ కృష్ణంరాజు వైఖరిపై ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ లు సమాధానం చెప్పవలసిన ఒకరోజు అంటూ కచ్చితంగా వస్తుందన్నారు. మత విద్వేషాలను పెంచి పోషించేందుకు తెలుగువీర లేవరా అని రఘురాంకృష్ణమరాజు ఇచ్చిన పిలుపుకు దీటుగా, ఆయన బ్యాంకులను మోసం చేసినటువంటి విధానంపైన, దళిత రిటైర్డ్ ఉన్నత అధికారులను కనీస మర్యాద లేకుండా అగౌరవ పదాలతో వాడు వీడు అని సంబోధిస్తున్న ఆయన వ్యాఖ్యల పైన జెబిపి అధినేత మాజీ న్యాయమూర్తి హైకోర్టు ప్రముఖ న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ సారధ్యంలో స్థాపించబడిన దీక్ష బూని సాగరా అనే సంస్థ ద్వారా మేము కూడా ప్రత్యక్ష పరోక్ష పోరాటాలు చేపట్టి తీరుతామని స్పష్టం చేశారు. ఈనెల 28న ఏలూరులో భారీ బహిరంగ సభ ద్వారా దళిత మరియు క్రైస్తవ సమాజ గొంతుకను రాజ్యాంగ పరిరక్షణ కోసం నిర్వహిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో జేబీపీ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పోతార్లంక శివ వెంకటేశ్వరరావు రేపల్లె మండల కన్వీనర్ కర్రా బాబురావు పాల్గొన్నారు...



## ఏకీకృత కుటుంబ సర్వే, ఓటర్ జాబితా సవరణ మరియు జనగణన సర్వేలో ఒకదానితో ఒకటి పనిచేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు

**ది 01 జూన్ 2026. (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** ఏకీకృత కుటుంబ సర్వే, ఓటర్ జాబితా సవరణ మరియు జనగణన సర్వేలో ఒకదానికి ఒకటి సరి అయ్యేవిధంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అధికారులకు సూచించారు. సోమవారం, జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీక్షణ సమావేశం మందిరంలో స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, గృహ నిర్మాణ మరియు పంచాయతీల పనితీరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం పథకం బాపట్ల అర్బన్ లో తల్లి పిల్లల ఆధార్ వెరిఫికేషన్ లో 432 మంది పెండింగ్ ఉన్నారని వాటికి గల కారణాలపై ఆయన ఆరా తీశారు. అపార్ ఐడి లో ఉన్న తప్పులను ఈనెల 7వ తేదీలోపు సవరించి పూర్తిచేయాలని ఆయన అధికారులకు సూచించారు. వాట్సాప్ గవర్నెన్స్ లో చీరాల అర్బన్ 9.8 శాతం మాత్రమే పూర్తి చేశారని వాటిని వెంటనే వేగవంతం చేయాలన్నారు. ఈ కేవైసీ పెండింగ్లో బాపట్ల అర్బన్ నందు 3,508 ఉన్నాయని వాటిని వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఏకీకృత కుటుంబ సర్వే, ఓటర్ జాబితా సవరణ మరియు జనగణన సర్వేలు జరుగుతున్నాయని ఒకదానికి ఒకటి సరి అయ్యేవిధంగా అధికారులు పనిచేయాలని ఆయన అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్వహించే పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు పలు సూచన చేశారు. కుటుంబాల ఉపాధి కల్పనలో నిజాంపట్నం అట్టడుగు స్థాయిలో ఉందని వాటికి కారణాలపై ఆయన ఆరా తీశారు. జిల్లాలో 1,15,734 జాబ్ కార్డ్ దారులు ఉంటే వారిలో కేవలం 68,684 మందికి మాత్రమే పని కల్పన జరిగిందని వీటిని వెంటనే పెంచాలన్నారు. కుటుంబ ఉపాధి కి సంబంధించి పని ఉన్నప్పటికీ పనులు కేటాయించడంలో వేమూరు అట్టడుగున ఉందని ఆయన అన్నారు. 90 రోజుల పని దినాల కల్పనలో నగరం మండలం 79.50% మాత్రమే చేసిందని ఆయన అన్నారు. జల్ సంచయ్- జల్ భాగీధారి, డీసెల్టింగ్, జలధార, ఫామ్ పాంట్స్, వ్యక్తిగత సోప్ పిక్స్, కంపోస్టు పిట్స్, మొక్కల నాటడం మొదలు వంటి పనులను మెరుగుపరచాలని కలెక్టర్ మండల స్థాయి అధికారులకు సూచించారు.పంచాయతీలలో పన్నుల సేకరణ 100% పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పంచాయతి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఓ డి ఎఫ్ ప్లస్ వెరిఫికేషన్ లో యద్దనపూడి మండలం 14 గ్రామాలకు గాను 13 మాత్రమే ధ్రువీకరించినట్లు ఆయన తెలిపారు. ఇందుకు గల కారణాలపై ఆయన ఆరా తీశారు. సామూహిక మరుగుదొడ్ల విషయంలో చుండూరు మండలం లో 7 పనులు మంజూరు చేయగా 3 మాత్రమే పూర్తి చేయుటకు గల కారణాలపై ఆయన అధికారులను ఆరా తీశారు. మిగిలిన పనులు పూర్తి చేయుటకు అదనపు నిధులు కావాలని అధికారులు తెలియజేయగా ఆ నిధులను ఎంపీడీవో నిధుల నుండి ఖర్చు చేయాలని, ఆ నిధులను మంజూరు చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. కొత్తగా మంజూరు చేసిన కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ లను కొల్లూరు లో మొదలు పెట్టకపోవుటకు గల కారణాలపై ఆయన ఆరా తీశారు. స్వామిత్వ ఫేస్-2,3 పనులను వేగవంతం చేయాలని, ప్రతి పంచాయతీలో పన్నులను 100% వసూలు చేసి పంచాయతీ నిధులను పెంచాలని, అన్ని మండలాల్లో గ్రామపంచాయతీలను స్వర్ణ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎల్డివో విజయలక్ష్మి, ఐటీ మేనేజర్ గోపీనాథ్, పిడి డ్వామా విజయలక్ష్మి, పిడి హౌసింగ్ వెంకటేశ్వరరావు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ అనంతరాజు వీక్షణ సమావేశం ద్వారా అన్ని మండల ఎంపీడీవోలు, ఏపీవోలు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్

**ది 01 జూన్ 2026. (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. ప్రజల నుండి వచ్చిన 44 మంది అర్జీలను పరిశీలించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీలను పరిష్కరించేందుకు ఆయా పోలీస్ స్టేషన్ అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలని తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్వయంగా పాల్గొని బాధితుల నుంచి అర్జీలను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మొత్తం 44 మంది అర్జీదారులు తమ సమస్యలను ఎస్పీ కి విన్నవించుకున్నారు. బాధితుల అర్జీలలో ప్రధానంగా కుటుంబ సమస్యలు, భూ తగాదాలు, భార్యాభర్తల వివాదాలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన మోసాలు తదితర సమస్యలు ఉన్నాయి. ఫిర్యాదిదారుల సమస్యలను కూలంకషంగా విన్న ఎస్పీ వారి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, సత్వరమే స్పందించి వేగవంతంగా పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. అలాగే పలువురు వృద్ధులు పీజీఆర్ఎస్ కు రాగా వారి సమస్యలను కూడా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదిదారుల అర్జీలను చట్ట పరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే అర్జీలు మళ్లీ మళ్లీ పునరావృతం కాకుండా క్షేత్రస్థాయిలో సంతృప్తికరమైన శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో








సీసీఎస్ డీఎస్పీ పి.జగదీష్ నాయక్, పీజీఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చీరాల సీఐ సోమశేఖర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రముఖ వ్యాపారవేత్తలు




**చీరాల, జూన్ 1 (క్రైమ్ కౌంటర్):** చీరాల ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సోమశేఖర్ జన్మదిన సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్తలు పులి వెంకటేశ్వర్లు (పెద్దపులి), గవిని వేణు, గవిని అశోక్, గవిని రమేష్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీఐ సోమశేఖర్ కి పుష్పగుచ్ఛాలు అందజేసి, ఆయురారోగ్యాలతో పాటు వృత్తిపరంగా మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ, పోలీసు శాఖలో విశిష్ట సేవలు కొనసాగించాలని కోరారు. సీఐ సోమశేఖర్ శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్నేహితులు, అభిమానులు మరియు వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

## బాపట్ల మునిసిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం. చంద్ర మోహన్



**ది 01 జూన్ 2026. (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** బాపట్ల మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా ఎం. చంద్ర మోహన్ నేడు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ అధికారులతో సమావేశమై పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం మరియు మున్సిపల్ సేవల మెరుగుదలపై చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎం. చంద్ర మోహన్ మాట్లాడుతూ బాపట్ల పట్టణ ప్రజలకు నాణ్యమైన మరియు వేగవంతమైన సేవలు అందించడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా పారిశుధ్యం, తాగునీటి సరఫరా మరియు వీధి విద్యుత్ దీపాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. పట్టణంలోని అన్ని వార్డులలో పరిశుభ్రతను మెరుగుపరచడంతో పాటు డ్రైనేజీల శుభ్రత, చెత్త సేకరణ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలకు నిరంతరాయంగా స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని, వీధి విద్యుత్ దీపాల నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు, సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తామని, ప్రజల సూచనలు మరియు ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇస్తామని కమిషనర్ తెలిపారు. ప్రజల సహకారంతో బాపట్లను పరిశుభ్రమైన, సుందరమైన మరియు అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## పెద్దవడుగూరు మండల పరిధిలోని పలు గ్రామాలకు రాత్రి సమయాల్లో 7 గంటల త్రీఫేస్ విద్యుత్ సరఫరా: ఏఈ వెల్లడి



**పెద్దవడుగూరు, జూన్ 1:క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** పెద్దవడుగూరు, మండల పరిధిలోని పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా వేళల్లో మార్పులు చేసినట్లు విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (రాజు) ఒక ప్రకటనలో తెలిపారు. మీడుతూర్ సబ్ స్టేషన్ (రూ) పరిధి నుంచి విద్యుత్ పొందే వ్యవసాయ కనెక్షన్లు ఉన్న (రూ+రూ) రైతులకు ఇకపై ప్రతిరోజు రాత్రి 4:00 గంటల నుండి మరుసటి రోజు ఉదయం 11:00 గంటల వరకు నిరంతరాయంగా 7 గంటల పాటు త్రీఫేస్ (3జూఫ్ట్ర) విద్యుత్ సరఫరా చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ నూతన విద్యుత్ సరఫరా వేళలు దిమ్మగుంది, చిన్నవడుగూరు, చిత్తూరు, సి. రామరాజు, గజరాంపల్లి, పొగరుర్, నిలుర్, ఎల్లున్నాపల్లి, కొండూరు, నాగలాపురం, ఆవులంపల్లి, వీరుపాపురము, కొత్తపలి, మరియు ఎదురుర్ గ్రామాలకు వర్తిస్తాయని స్పష్టం చేశారు. ఈ గ్రామాల్లోని వ్యవసాయ దారులు, రైతులు అందరూ ఈ సమయాలను గమనించి, తదనుగుణంగా తమ పొలాలకు నీటి పారుదల పనులను క్రమబద్ధీకరించుకోవాలని ఆయన సూచించారు. ఈ సమాచారాన్ని ఆయా గ్రామాలలోని రైతులందరికీ చేరేలా స్థానిక విద్యుత్ శాఖ సిబ్బంది మరియు లైన్‌మెన్లు తగిన చర్యలు తీసుకోవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఏఈ ఆదేశించారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.

ప్రకాశం

APTEL/25/A2843

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 180 మంగళవారం 02- 06 - 2026 పేజిలు : 4 వెల. 2

రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ సంబరు

98497 07349

## ఐఐటీ తిరుపతి ఇంటర్న్‌షిప్‌కు ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినుల ఎంపిక





**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ) తుది సంవత్సరం విద్యార్థినులు కొత్తపల్లి సుప్రియ రోహిణి ప్రతిష్ఠాత్మక ఐఐటీ తిరుపతిలో ఇంటర్న్‌షిప్‌కుఎంపికయ్యారు. ఐఐటీ తిరుపతి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన సెక్యూర్ అండ్ ఎఫిషియెంట్ విజన్ ఫర్ ఆటోనమస్ సిస్టమ్స్ ల్యాబ్లో ఈ ఇంటర్న్‌షిప్ నిర్వహించనున్నారు. ఈ మేరకు విద్యార్థినులకు అధికారిక ధృవీకరణ పత్రాలు అందాయి. ఇంటర్న్‌షిప్‌లో భాగంగా కృత్రిమ మేధస్సు ), మెషిన్ లెర్నింగ్ , డీప్ లెర్నింగ్, కంప్యూటర్ విజన్, డ్రోన్ విజన్, ఆబ్జెక్ట్ డిటెక్షన్, ఆటోనమస్ డ్రైవింగ్, ఫెడరేటెడ్ లెర్నింగ్ తదితర ఆధునిక సాంకేతిక అంశాలపై శిక్షణ పొందనున్నారు.

ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ డా. కె. విజయ శ్రీనివాస్ విద్యార్థులను అభినందిస్తూ, ప్రతిష్ఠాత్మక ఐఐటీలు, బీహెచ్ఈఎల్ వంటి మహారత్న సంస్థలు, బహుళజాతి కంపెనీలలో ఇంటర్న్‌షిప్‌లు పొందేందుకు విద్యార్థులను కళాశాల నిరంతరం ప్రోత్సహిస్తోందన్నారు. ఇంటర్న్‌షిప్‌ల ద్వారా విద్యార్థులకు సాంకేతిక రంగంపై ప్రత్యక్ష అవగాహన, పరిశ్రమల పని విధానంపై అనుభవం లభిస్తుందని, ఇది తుది సంవత్సరం ప్లేస్‌మెంట్లలో మెరుగైన ఉద్యోగ అవకాశాలు సాధించేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు అందిపుచ్చుకునేలా సహకరించిన ప్రొఫెసర్ డా. ముప్పా లక్ష్మణరావును ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

కళాశాల ప్రిన్సిపాల్ డా. చదలవాడ రవికుమార్ మాట్లాడుతూ, జాతీయ స్థాయి ప్రముఖ విద్యా సంస్థల్లో విద్యార్థులు అవకాశాలు పొందడం కళాశాలకు గర్వకారణమన్నారు. విద్యార్థుల కృషి, అధ్యాపకుల మార్గదర్శకత్వం, కళాశాల అందిస్తున్న నాణ్యమైన శిక్షణ ఫలితంగానే ఇటువంటి విజయాలు సాధ్యమవుతున్నాయని పేర్కొన్నారు.

కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా. ఎం.ఎం. రాయుడు మాట్లాడుతూ, సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధికి ఇంటర్న్‌షిప్‌లు ఎంతో ఉపయోగకరమన్నారు. ఐఐటీ తిరుపతి వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలో శిక్షణ పొందడం ద్వారా విద్యార్థులు పరిశోధన, ఆవిష్కరణలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంపై లోతైన అవగాహన పెంపొందించుకుంటారని తెలిపారు. విద్యార్థినుల ఈ విజయంపై కళాశాల యాజమాన్యం, వైస్ ప్రిన్సిపాల్ వి. హరిబాబు, హెచ్‌వోడిలు, అధ్యాపకులు, సహ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలను తెలిపారు.



## పింఛన్ల పంపిణీ కార్యక్రమం

**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్** నియోజక వర్గ ఇంటూరీ నాగేశ్వరరావుఆదేశాల అనుగుణం గా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా, కందుకూరు మండలం ఓగూరు గ్రామంలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నూతనముగా మంజూరు అయిన స్పౌజ్ పెన్షన్లు స్వయంగా పింఛన్లు అందజేసారు. ఎన్టీఆర్ బరోసా పింఛను అందుకున్న ప్రతి ఒక్కరు ఆనందం వ్యక్తం చేస్తున్నరు లిఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జిల్లా మాజీ డెయిరీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు పచ్చవ తిరుపతి స్వామి బుర్ర సింగయ్య సచివాలయం సిబ్బంది వెల్ఫేర్ గిరీష్ పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమ శీ లో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా...** మార్కాపురం పట్టణంలోని తర్లుపాడు రోడ్డులో ఉన్న బిలాల్ మసీదు ప్రాంతంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారుల ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్లు అందజేసిన జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి రోజే పూర్తిస్థాయిలో పింఛన్లు లబ్ధిదారులకు అందజేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సిబ్బంది నిర్లక్ష్యం చేయకుండా లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో , మున్సిపల్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.....

## గంజాయి అమ్మిన, తాగిన కఠిన చర్యలు" సి ఐ అన్వర్ భాషా



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** ఎస్పీఆదేశముల మేరకు డి.ఎస్. పి సూచనలతో సర్కిల్ సీఐ ఆధ్వర్యంలో పట్టణము లోని పోతురాజు మిట్ట, బండపాలెం, ప్రాంతం లో గంజాయి సంబంధించిన అనుమానిత ప్రదేశములలో , సీఐఆధ్వర్యం లో కందుకూరు పట్టణ ,రూరల్ ఎస్ లు ప్రత్యేక బృందలుగా ఏర్పడి తనిఖీ చేసి, తదుపరి అక్కడి ప్రజలకు అవగాహన కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ఎక్కడైనా గంజాయి అమ్ముతున్న, రవాణా చేస్తున్న , తాగుతున్న వ్యక్తులు గురించి పోలీస్ వారికీ సమాచారం ఇవ్వాల ని చెప్పారు. సమాచారం ఇచ్చిన వారికి తగిన బహుమతి ను ఇస్తామని చెప్పారు. సమాచారం ఇచ్చిన ఉంచుతామని వివరాలను గొప్యముగా తెలియ జేశారు. గంజాయి గురించి ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోని, క పట్టణమును గంజాయి రహిత పట్టణముగా తీర్చి దిద్దడానికి ప్రజలు అందరూ పోలీసులకు సహకారం అందించాలని తెలియ జేశారు.

## ఐఐటీలో హర్షిత్ కు 194 ర్యాంక్




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** ఐఐటీ ఫలితాలలో గోళ్ళ శ్రీనివాసులు అబ్బాయి హర్షిత్ కు ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరీలో 194 ర్యాంక్ సాధించాడు. హర్షిత్ కు హృదయపూర్వక పలువురు శుభాకాంక్షలను తెలియ జేశారు.

## ఇంచార్జీ ఆర్డీవో గా బాధ్యతలు చేపట్టిన ఎమ్ వి.సత్యనారాయణ



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా.....** జిల్లా కేంద్రమైన మార్కాపురం రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ (ఆర్డీవో) గా ఎమ్ వి.సత్యనారాయణ సోమవారం ఉదయం ఆర్డీవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈయన ప్రస్తుతం పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ఇప్పటి వరకు ఇక్కడ ఆర్డీవో గా పనిచేసిన పెంచల ప్రభాకర్ ను రాష్ట్ర సచివాలయానికి రిపోర్ట్ చేసినట్లు తెలిసింది.....

## రాష్ట్రంలో రుతు పవన ముందస్తు వర్షాలు

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 01:** రాష్ట్రంలో రుతుపవన ముందస్తు వర్షాలకు అనువైన వాతావరణం నెలకొంది. దీనికితోడు దక్షిణ ఒడిశాకు ఆనుకొని బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఆవరించింది. విదర్భ నుంచి ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఉత్తరాంధ్ర మీదుగా తూర్పుమధ్య బంగాళాఖాతం వరకు విస్తరించిన ఉపరితలద్రోణి ప్రభావంతో వాతావరణ అనిశ్చితి నెలకొంది. దీంతో కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల ఉరుములు, పిడుగులు, గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులతో వర్షాలు కురిశాయి. వర్షం కురవని ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి ఐదు డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యాయి. పల్నాడు జిల్లా అచ్చెంపేటలో 44.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. కావలిలో 43.9, ఉయ్యూరు, నందిగామలో 43.7, కొప్పెరపాడులో 43.6, కుక్కునూరు, నందనమారెళ్లలో 43.4, దొరవానిసత్రంలో 43.3, కారంచేడులో 43 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రానున్న 24 గంటల్లో కోస్తా, రాయలసీమల్లో అక్కడక్కడా ఉరుములు, పిడుగులు, ఈదురుగాలులతో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే పోలవరం, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, మార్కాపురం, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో 42-44 డిగ్రీలు, మన్యం, అల్లూరి, ఉభయగోదావరి, నంద్యాల, అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

## సీబీటీ విధానంలోనే డీఎస్సీ-2025 నిర్వహణ

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 01:** మెగా డీఎస్సీ-2025ను కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలో కట్టుదిట్టమైన భద్రత, నిఘా, పర్యవేక్షణ వ్యవస్థల మధ్య నిర్వహించామని, మాస్ కాపీయింగ్ జరిగే ఆస్కారమే లేదని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. మెగా డీఎస్సీ పరీక్ష నిర్వహణలో మాస్ కాపీయింగ్ జరిగినట్లు జగన్ మీడియాలో ప్రచురితమైన కథనంపై ఆమె ఆదివారం వివరణ ఇచ్చారు. తూర్పుగోదావరి జిల్లాల్లో 11 మంది అభ్యర్థులను మాస్ కాపీయింగ్ కారణంగా అనర్హులుగా ప్రకటించారనే ఆరోపణలు తప్పని కొట్టిపారేశారు. సీబీటీ ద్వారా ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కంప్యూటర్ టెర్మినల్స్, డిజిటల్ మానిటరింగ్, ప్రామాణిక పరీక్షా నిబంధనలు ఉంటాయని వివరించారు. పరీక్ష నిర్వహణ సమయంలో పరీక్షా కేంద్రం నుంచి, పరిశీలన అధికారుల నుంచి, పర్యవేక్షణ సంస్థల నుంచి మాస్ కాపీయింగ్‌కు సంబంధించిన నివేదికలు రాలేదని తేల్చి చెప్పారు. అలానే కొణతాల రోజామణి... బీసీ-డి విభాగంలో మెరిటోరియస్ స్పోర్ట్స్ పర్సన్ లిస్ట్‌లో ఉండడం వల్ల ఎంపిక కాలేదని వివరించారు. అధికారిక రికార్డులను పరిశీలించగా మెగా డీఎస్సీ-2025 నియమాక ప్రక్రియ అంతా చట్టబద్ధమైన విధానాల ప్రకారమే జరిగిందన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంకు 27 ఫిర్యాదులు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం లేకుండా త్వరితగతిన పరిష్కరించాలనే లక్ష్యంగా మీ కోసం కార్యక్రమం నిర్వహించిన మార్కాపురం జిల్లా పోలీసులు



**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా....**జిల్లా ప్రజల నుంచి అందుతున్న వివిధ రకాల ఫిర్యాదులను సమర్థవంతంగా పరిష్కరించి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలనే లక్ష్యంతో, మార్కాపురం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., ఆదేశాల మేరకు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో "మీకోసం (గ్రా+=వా)" ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని మార్కాపురం డీఎస్పీ యు. నాగరాజు మరియు పోలీస్ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి వ్రాతపూర్వక వినతులను స్వీకరించిన పోలీసు అధికారులు, వారితో నేరుగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, చట్టబద్ధమైన పరిధిలో విచారణ జరిపి సత్వర పరిష్కారానికి చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. అదేవిధంగా, కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదుల వివరాలను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే పంపించి, ప్రతి ఫిర్యాదిపై త్వరితగతిన విచారణ చేపట్టి, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేదా అలసత్వానికి తావు లేకుండా నిర్ణీత గడువులో చర్యలు పూర్తి చేయాలన్నారు. జిల్లా పోలీసు కార్యాలయానికి వ్యక్తిగతంగా హాజరుకాలేని ప్రజలు తమ ఫిర్యాదులను సమీపంలోని పోలీసు స్టేషన్‌లు, సర్కిల్ కార్యాలయాలు లేదా సబ్–డివిజన్ కార్యాలయాల ద్వారా కూడా అందజేయవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రధానంగా భూ వివాదాలు, సివిల్ తగాదాలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివాదాలు, చీటింగ్, కుటుంబ కలహాలు, అత్తింటి వేధింపులు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సిఐ అల్తాఫ్ హుస్సేన్, గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య, పామూరు సీఐ వినోద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.....

# సరికొత్త పారిశ్రామికావిప్లవానికి నాంది

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 01:**జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో 'ఒక కుటుంబం – ఒక పారిశ్రామిక వేత్త' కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో సరికొత్త పారిశ్రామిక విప్తవానికి నాంది పలుకుతున్నట్లు చెప్పారు. కొత్తగా వ్యాపారాలు లేదా సూక్ష్మ, మధ్య చిన్నతరహ పరిశ్రమలు స్థాపించాలనుకునే నిరుద్యోగులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఇకపై ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగనవసరం లేదన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్ని సహాయ సహకరాలు పొందొచ్చన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థతో పాటు మెప్మా, పరిశ్రమలశాఖలతో పాటు ఇతర అనుబంధ సంస్థల సమన్వయంతో ఈ కేంద్రం పనిచేస్తుందన్నారు. పీఎం ఉపాధి కల్పన పథకం కింద ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు రూ.20 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు రుణాలు పొందొచ్చన్నారు. పట్టణ ప్రాంతాల వారికి 25 శాతం, గ్రామీణ ప్రాంతాల వారికి 35 శాతం సబ్సిడీ లభిస్తుందని స్పష్టం చేశారు. 'ఒక కుటుంబం – ఒక పారిశ్రామికవేత్త' కేంద్రాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలోని ప్రతి కుటుంబం నుంచి ఒకరు విజయవంతమైన పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దమే లక్ష్యంగా, జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో ఈ వినూత్న కేంద్రాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలకొండ సబ్‌కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, డీఆర్వో కె.హేమలత, తదితరులు పాల్గొన్నారు. ఉపాధి హామీ పథకం అమలులో మన్యం జిల్లా దేశంలోనే అగ్రస్థానంలో నిలిచి సరికొత్త రికార్డు సృష్టించిందని కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎండలు మండుతున్నప్పటికీ జిల్లాలోని చెరువుల్లో పుష్కలంగా నీరు ఉండడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ అద్భుత ప్రగతికి కారణమైన ఉపాధి అధికారులు, సిబ్బందిని అభినందించారు. ఇదే ఉత్సాహంతో మంచి ఫలితాలు సాధించాలని కోరారు. దేవాలయాల పరిసరాల్లో వ్యర్థాలు, ప్లాస్టిక్, పాలిథిన్ సంచులు లేకుండా చూడాలని, వాటిని పూర్తిగా నిషేధించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆధ్యాత్మిక ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం



అందరి బాధ్యత అని తెలిపారు. ఈ సమావేశంలో ప్రత్యేక ఉపకలెక్టర్ ఎన్.దిలీప్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. మహిళా సంఘాల బలోపేతానికే ప్రభుత్వం సూపర్ నారీ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిందని కలెక్టర్ తెలిపారు. ఆర్థిక లావాదేవీల్లో పూర్తి పారదర్శకత కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన 'మన డబ్బులు – మన లెక్కలు' కార్యక్రమంపై సోమవారం వెంగాపురం గ్రామంలో ర్యాలీ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. సూపర్ నారీ యాప్ ద్వారా వ్యక్తిగత పొదుపు, అప్పులు, చెల్లింపుల వివరాలతో పాటు సంఘ సభ్యుల పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకో వచ్చన్నారు. ఇందులో ఆరోగ్య మిత్ర సేవలను ప్రభుత్వం అదనంగా చేర్చిందన్నారు. న్యాయ మిత్ర ఫీచర్‌ను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. మహిళా సంఘాల ఉత్పత్తుల వివరాలు ఈ యాప్‌లో నమోదు చేసుకోవచ్చన్నారు. బ్యాంక్ లింకేజీలు, స్త్రీ నిధి రుణాలు , అంతర్గత పొదుపు వివరాలను డిజిటలైజ్ చేస్తూ.. సూపర్ నారీ యాప్ వినియోగంపై వీవోఏలు, మండల మహిళా సంఘాల పూర్తి అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ప్రభావతి, ఏపీడీ జయశ్రీ, డీపీఎం రామ్మోహన్, ఏపీఎం రామకృష్ణ, సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

# మహిళలకు 33 వాతం రిజర్వేషన్ హర్షనీయం



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 01**'రాజకీయాల్లో మహిళలకు పెద్దపీట వేయడమే మా లక్ష్యం.. రాబోయే ఎన్నికల్లో వారికి ఏకంగా 33 శాతం కేటాయిస్తాం.' అని మహానాడు వేదికగా టీడీపీ ప్రకటించడంతో జిల్లాలోని ఆశావహుల్లో సందడి నెలకొంది. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు పూర్తిస్థాయిలో అమలుకాకముందే, తమ పార్టీ తరపున 33 శాతం టికెట్లను మహిళలకే ఇస్తామని తెలుగుదేశం అధిష్ఠానం స్పష్టం చేయడంతో ఆ పార్టీలోని మహిళా నేతల్లో కొత్త ఉత్సాహం ఉరకలేస్తోంది. ఈ పరిణామం జిల్లా రాజకీయ ముఖచిత్రాన్ని, రాబోయే ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక సమీకరణాలను సమూలంగా మార్చేయనుంది.

మహిళలకు దక్కేవి ఎన్నంటే?

జిల్లా పరిధిలో ప్రస్తుతం ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి, పాతపట్నం, శ్రీకాకుళం, ఆమదాలవలస, నరసన్నపేట, ఎచ్చెర్ల నియోజకవర్గాలు ఉన్నాయి. 33 శాతం మహిళా కోటాను పక్కాగా అమలు చేస్తే ఈ ఎనిమిది నియోజకవర్గ స్థానాల్లో కనీసం 2 లేదా 3 స్థానాలు కచ్చితంగా మహిళలకే కేటాయించాల్సి ఉంటుంది. గత ఎన్నికల్లో పలాస నుంచి గౌతు శిరీష ఒక మహిళా ఎమ్మెల్యేగా గెలుపొందారు. వచ్చే ఎన్నికల నాటికి జిల్లాలో ఆ సంఖ్య మరింత పెరగడం ఖాయంగా కనిపిస్తోంది. పార్టీ కోసం ఏళ్లుగా కష్టపడుతున్న చురుకైన మహిళా నాయకులకు ఇది నిజంగా సువర్ణావకాశం. నియోజకవర్గాలు పెరిగితే.. కోటా జంప్ ! రాష్ట్ర విభజన చట్టం ప్రకారం రాబోయే అసెంబ్లీ ఎన్నికల నాటికి నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) జరిగే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. అదే జరిగితే అసెంబ్లీ స్థానాల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. అప్పుడు జిల్లా పరిధిలో కొత్తగా మరో రెండు లేదా మూడు నియోజకవర్గాలు ఏర్పడే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అప్పుడు జిల్లాలో మొత్తం స్థానాల సంఖ్య 10 లేదా 11కి చేరుకుంటుంది. పెరిగిన ఆ స్థానాలకు 33 శాతం రిజర్వేషన్‌ను అమలు చేస్తే సిక్కోలు నుంచే ఏకంగా 3 నుంచి 4 స్థానాల్లో మహిళా అభ్యర్థులు బరిలో దిగుతారు. ఇదే జరిగితే జిల్లా రాజకీయ చరిత్రలో అదొక రికార్డు కానుంది. టీడీపీ అధినేత నారా చంద్రబునాయుడు తీసుకున్న ఈ నిర్ణయం పట్ల జిల్లాలోని మహిళా నాయకులు, కార్యకర్తలు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. మహిళా సాధికారత పట్ల టీడీపీకి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అని కొనియాడుతున్నారు. నిజమైన సాధికారత ఇదే : గౌతు శిరీష, పలాస ఎమ్మెల్యేచంద్రబాబునాయుడు గారు ఎప్పుడూ మహిళల పక్షపాతి అని చెప్పడానికి ఈ నిర్ణయమే నిదర్శనం. చట్టంతో సంబంధం లేకుండా, మహానాడు వేదికగా 33 శాతం టికెట్లు మహిళలకే ఇస్తామని ప్రకటించడం చారిత్రాత్మకం. స్వర్గీయ ఎన్టీఆర్ గారు ఆస్తిలో హక్కు కల్పిస్తే.. చంద్రబాబు గారు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇచ్చారు. ఇప్పుడు చట్టసభల్లో కూడ ఆ దిశగా అడుగులు పడటం అత్యంత హర్షనీయం. ఈ నిర్ణయం వల్ల గ్రామ స్థాయి నుంచి కష్టపడి పనిచేస్తున్న ఎంతోమంది మహిళా నాయకురాళ్లకు గొప్ప ఊతం లభిస్తుంది. మహిళా సాధికారతకు ఇదొక మైలురాయి.




# ఫీజుల మోత..!

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 01:**రాజాంకు చెందిన కృష్ణారావుకు ఇద్దరు పిల్లలు. ఆయన దినసరి కూలీ. పెద్ద అబ్బాయి ఓ ప్రైవేటు కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. రెండో అబ్బాయి పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించాడు. ఇంటర్‌లో ప్రవేశం కల్పించాల్సి ఉంది. ఇద్దరికీ ఫీజుల రూపంలో రూ.50 వేలు కట్టాలి. దీంతో కృష్ణారావు అయోమయంలో పడ్డాడు. అప్పు కోసం ప్రయత్నిస్తున్నాడు.

– రాజాంలోని ఓ జూట్ పరిశ్రమలో కార్మికుడుగా ఉన్న పైడితల్లి తన ఇద్దరు పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చదివిస్తున్నాడు. భార్య సైతం ఉపాధి పనులకు వెళుతోంది. జూన్‌లో పిల్లల చదువుల కోసం రూ.30 వేలను అప్పు చేశాడు.

'నాన్నా.. బ్యాగు చిరిగిపోయింది కొత్త బ్యాగు కావాలి. డాడీ నా షూ చాలడం లేదు. కొత్తది కొనాలి. అమ్మా.. వాటర్ బాటిల్, క్యారీయర్ బాగాలేవు. కొత్తవాటిని కొనాల్సిందే..' ప్రస్తుతం ఏ ఇంట విన్నా ఇవే మాటలు చెవిన పడుతున్నాయి. జూన్ రావడంతో విద్యాసంస్థలు ప్రారంభంకానున్నాయి. పిల్లలు తమకు కావాల్సినవన్నీ అడగడం ప్రారంభించారు. స్కూల్ ఫీజులు అదనం. దీంతో పేద, మధ్య తరగతి తల్లిదండ్రులు అప్పుల వేట ప్రారంభించారు. పిల్లల చదువు కోసం తల్లిదండ్రుల యాతన మొదలైంది. ఈ నెల 1న కొన్ని జూనియర్ కాలేజీలు తెరుచుకోగా 12న పాఠశాలలు మొదలు కానున్నాయి. దీంతో జూన్ నెల అంటేనే తల్లిదండ్రులు వణుకుతున్నారు. సాధారణంగా ఒకటో తారీఖు అంటే ప్రతినెలా కాస్త ఆందోళనే.. జూన్ ఒకటి వస్తే మాత్రం మరింత టెన్షన్. రెగ్యులర్ నెల ఖర్చులతో పాటు అదనంగా డబ్బులు కావాల్సి ఉంటుంది. రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకూ చేతిలో పెట్టుకొని రెడీగా ఉండాలి. పిల్లలు పాఠశాలల్లో చేరికతో వారి ఫీజులు, పుస్తకాలు, బ్యాగులు, బూట్లు ఒకటేమిటి అన్ని ఖర్చులు తప్పదు. ఈ నెల ఎలా అధిగమించగలమో అన్న భయం పట్టుకుంది. ఎక్కువ మంది అప్పులను ఆశ్రయిస్తున్నారు. కొందరు ముందుగానే రుణాలు తీసుకున్నారు.

పెరుగుతున్న ఫీజులు..

గత ఏడాది ఓ మోస్తారు ప్రైవేటు పాఠశాలలో ఆరో తరగతి విద్యార్థి ఫీజు రూ.12,000గా ఉండేది. ఈ ఏడాది రూ.20,000 చేసేశారు. చిన్నపాటి ప్రైవేటు పాఠశాలల్లో ప్రాథమిక తరగతులకు రూ.10 వేలు లోపే ఫీజుగా ఉండేది. కానీ కార్పొరేట్ సంస్థల ఫీజులు చూసి ప్రైవేటు పాఠశాలలు సైతం పెంచేస్తున్నాయి. ఇప్పటికే కార్పొరేట్ విద్యాసంస్థలు అడ్మిషన్ల కోసం పీఆర్వోలను రంగంలోకి దించాయి. మరికొన్ని యాజమాన్యాలు నేరుగా విద్యార్థుల తల్లిదండ్రులకే ఫోన్లు చేస్తున్నాయి. ముందస్తుగా ఫీజు కట్టాలని.. అడ్మిషన్లు రాయించుకోవాలని ఒత్తిడి చేస్తున్నాయి. ఆలస్యం చేస్తే అడ్మిషన్లు ఉండవని తేల్చిచెబుతున్నాయి. దీంతో ఆందోళనకు గురవుతున్న తల్లిదండ్రులు ఫీజు కట్టి అడ్మిషన్ రాయించుకుంటున్నారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒకటో తరగతి నుంచి 3వ తరగతి వరకూ గ్రామీణ ప్రాంతాల్లో రూ.6 వేలు, మండల కేంద్రాల్లో రూ.7,500, పట్టణాల్లో రూ.8,500గా నిర్ధారించారు. 4–5 తరగతులకు గ్రామీణ ప్రాంతాల్లో ఏడాదికి రూ.9 వేలు, పట్టణాల్లో రూ.10,500, జిల్లా కేంద్రంలో రూ.12 వేలు, ఆరో తరగతికి గ్రామీణ ప్రాంతాల్లో రూ.9 వేలు, మండల కేంద్రాల్లో రూ.9,500, జిల్లా కేంద్రాల్లో రూ.11,100లను ఫీజులుగా నిర్ధారించారు. కాగా ఇంతకు మించే డిమాండ్ చేస్తున్నారు.

50 శాతం పెరిగిన ధరలునోటు పుస్తకాల ధరలు అమాంతం పెరిగాయి. గత ఏడాది రూ.50గా ఉండే పుస్తకం రూ.75పైమాటే. గత ఏడాది ఆరో తరగతి విద్యార్థులకు రూ.1000 వరకూ నోటుపుస్తకాలకు ఖర్చయ్యేది. ఇప్పుడు పెరిగిన ధరతో రూ.2,000 పైమాటే. ఇది ఒక్క నోటుపుస్తకాలకే. ఇంకా పెన్నులు, పెన్సిళ్లు, ఇతరత్రా వస్తువుల కొనుగోలు అదనం. గత ఏడాది స్కూల్ బ్యాగు రూ.300 వరకూ దొరికేది. ఈ ఏడాది రూ.500 లేనిదే బ్యాగు దొరకదు అని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఇక బూట్లు, క్యారేజ్ బాక్సుల గురించి చెప్పనక్కర్లేదు. విద్యార్థుల రవాణాకు సంబంధించి చార్జీలు కూడా పెరగనున్నాయి. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయని చెబుతూ ప్రైవేటు విద్యాసంస్థలు బస్ చార్జీలను పెంచుతున్నాయి. ఇదే అదునుగా విద్యార్థులను తరలించే ఆటోలు, నాలుగు చక్రాల వాహనాల చార్జీలు సైతం పెంచేశారు. గత ఏడాది ఐదు కిలోమీటర్ల దూరానికి నెలకు రూ.700 తీసుకునేవారు. ఈ ఏడాది రూ.1000 వరకూ తీసుకోవడానికి సిద్ధపడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలైతే మేలుకూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత తల్లికి వందనం సాయం కింద రూ.15 వేలు అందిస్తోంది. ఆపై విద్యార్థులకు తగ్గట్లు ఉపాధ్యాయులను నియమించింది. ఉత్తమ విద్యాబోధన, వెనుకబడిన విద్యార్థులపై దృష్టి, పాఠ్య, నోటు పుస్తకాల కిట్లు, యూనిఫాం, బూట్లు అందిస్తోంది. ఆపై మధ్యాహ్న భోజన పథకాన్ని అమలుచేస్తోంది. రక్షిత మంచినీరు, మరుగుదొడ్ల నిర్వహణ వంటివి చేపడుతోంది. అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పిస్తే ఆర్థిక భారం తగ్గే అవకాశం ఉంది.

# మాజీ సీఎం జగన్‌కు మంత్రి సవిత సవాల్

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 01:**మెగా డీఎస్సీలో అక్రమాలకు తావులేదని మంత్రి సవిత స్పష్టం చేశారు. అవకతవకలు జరిగాయని ఆధారాలు చూపాలని వైఎస్ జగన్‌కు సవాల్ విసిరారు. ఆదివారం అనంతపురంలో ఆమె మీడియాతో మాట్లాడారు. మెగా డీఎస్సీలో వైసీపీ నాయకుల బిడ్డలు టీచర్లుగా ఎంపికై, పాఠాలు చెబుతున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు ఈ రెండేళ్ల పాలనలో వేలాది ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశారన్నారు. జగన్ ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేశారా అని ప్రశ్నించారు. మద్యం షాపుల దగ్గర గురువులను కాపలాపెట్టిన దుర్మార్గుడు జగన్ అని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహించి, 16వేల టీచర్ పోస్టులు భర్తీ చేసిందన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇస్తామని టీడీపీ ప్రకటించడంపై మహిళల నుంచి పెద్దఎత్తున స్పందన వస్తోందన్నారు.

# వృద్ధులకు ఆర్థిక భరోసా



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 01:**పాచిపెంట మండలం గిరిశిఖర గ్రామం గంగన్నదొరకోనవలస గ్రామంలో సోమవారం మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు, గ్రామస్థులతో ఆమె మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏ అవసరం వచ్చినా తన ఇంటి తలుపుతట్టాలని సూచించారు. ప్రభుత్వం పింఛన్లతో పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు. అనంతరం వందకు పైగా గిరిజన కుటుంబాలు టీడీపీలో చేరాయి. అంతకుముందు మంత్రికి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ‘ రోజూ పేపర్, టీవీలు, ఫ్లెక్సీల్లో మిమ్మల్ని చూస్తుంటాం. ఇప్పుడు నేరుగా తమ గ్రామానికి వచ్చి.. పింఛన్లు పంపిణీ చేయడం చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉ ంది.’ అని గ్రామ గిరిజనులు మంత్రి ఎదుట తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు యుగంధర్, చైర్మన్ సూర్యనారాయణ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.జిల్లాలో పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరిగింది. సచివాలయ సిబ్బంది సోమవారం ఉదయాన్నే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నగదు అందించారు. అయితే పార్వతీపురం, సాలూరు, పాలకొండ అర్బన్ ప్రాంతాల్లో, భామిని, బలిజిపేట, వీరఘట్టాం, గరుగుబిల్లి, మక్కువ మండలాల్లో సర్వర్, సిగ్నల్ సమస్యలు వెంటాడాయి. దీంతో పింఛన్ల పంపిణీలో జాప్యం నెలకొంది. లబ్ధిదారులు చాలాసేపు నిరీక్షించాల్సి వచ్చింది. జిల్లాలోని 1.37 లక్షల పింఛన్లకు గాను ప్రభుత్వం రూ. 59.30 కోట్లు విడుదల చేసింది. సర్వర్ సమస్య కారణంగా తొలిరోజు 1,10,433 పింఛన్లనే పంపిణీ చేశారు. మొత్తంగా 79 శాతం మేర పంపిణీ జరిగింది.

# యువకులు పారిశ్రామి కవేత్తలుగా ఎదగాలి

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 01:** పల్లెల్లో ప్రతి యువకుడు పారిశ్రామికవేత్తగా ఎదగాలని ముఖ్యమం త్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు పనిచేస్తున్నారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కొండకిండాం రెవెన్యూ పరిధిలో ఏర్పాటు చేయనున్న ఎంఎస్ఎంఈ పార్కును ఆయన సోమవారం పరిశీలిం చి.. పురోగతిపై అధికారులతో సమీక్షించారు. సుమారు 60 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న ఈ ఎంఎస్ఎంఈ పార్కును తొలివిడత 26 ఎకరాల్లో చేపట్టిన పారిశ్రామిక ముఖ చిత్రాన్ని పరిశీలించారు. నేల చదును, అంతర్గత రహదారుల ఏర్పాటు, విద్యుత్, నీటి సరఫరా తదితర సదుపాయాల కల్పనను అధికా రులను అడిగి తెలుసుకున్నారు. పార్కుల బ్లాక్సైజు, పారిశ్రామిక వేత్తలకు భూ కేటాయింపుల వివరాలపై చర్చించి.. పలు సూచనలు చేశారు. ఆసక్తి ఉన్న స్థానిక పారిశ్రామికవేత్తలు, వ్యాపా రులు, సమగ్ర ప్రాజెక్టు నివేదిక తో ఏపీఎంఎస్ఎంఈ డవలప్ మెంట్ పోర్టల్ ద్వారా దరఖా స్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ వి.కృష్ణప్రసాద్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ కరుణాకర్, జేఈఈ రాజేష్, తహసీల్దార్ డోలా రాజేశ్వరరావు, సీఐ సన్యాసినాయుడుతోపాటు గజపతినగరం జనసేన పార్టీ ఇన్చార్జి మర్రాపు సురేష్, పార్టీ మండల అధ్యక్షుడు రాపాక అచ్చంనాయుడు, మాజీ జడ్పీటీసీ బండారు బాలాజీ, టీడీపీ మహిళా అధ్యక్షురాలు ముంజేటి పార్వ తి, నంబూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 01:** ప్రజల నుంచి వచ్చిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. సోమవారం జడ్పీ సమావేశ మందిరంలో గ్రీవెన్స్‌ను జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌తో కలిసి నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వరి నుంచి 164 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాణ్యమైన సమాచారంతో అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలన్నారు. కార్యక్ర మంలో డీఆర్వో వి.విశ్వేశ్వరరావు, ఉప కలెకర్ పద్మావతి, డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. కొన్ని వినతులు ఇలా..‘తాగునీరు లేక అల్లాడుతున్నాం’తాగునీరు లేక అల్లాడుతున్నామని, తగు చర్యలు తీసుకుని ఆదుకోవాలని శ్రీకాకుళం రూరల్ మండలం పెద్దపాడు వద్ద ఉన్న జాడపేట గ్రామ మహిళలు వేడు కున్నారు. ఈమేరకు గ్రీవెన్స్‌సెల్‌కు వచ్చి కలెక్టర్‌కు విన తిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో గ్రామంలో కుళా యిలు, మంచినీటి సదుపాయం కల్పించారన్నారు. అనం తరం వచ్చిన వైసీపీ పాలనలో నిర్లక్ష్యం వహించా రన్నారు. బోర్లు పాడయ్యాయని, నీటి ట్యాంకుకు 10 రోజులకు ఒకసారి నింపుతున్నారని ఆయన దృష్టికి తీసు కువెళ్లారు. తక్షణం చర్యలు తీసుకుని తాగునీటి సరఫరాను పునరుద్ధ రించాలని వేడుకున్నారు.‘పనులు చేయకుండా నిధులు స్వాహా చేస్తున్నారు’గ్రామంలో ఎటువంటి పనులు చేయకుండా దొంగ లెక్కలు చూపించి పంచాయతీ నిధులు స్వాహా చేస్తు న్నారని కోటబొమ్మాళి మండలం రేగులపాడు పంచా యతీకి చెందిన యువకులు ఫిర్యాదు చేశారు. ఈ మేర కు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. చెత్తను డంపిం గ్ యార్డుకు తరలించకుండా చెరువు వద్ద వేసి చెరు వును కప్పి ఆక్రమణలకు పాల్పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. గతంలో ఫిర్యాదు చేసినా పట్టిం చుకోలేదన్నారు. తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.‘రీసర్వేలో భూములను మార్చేశారు’ తరతరాలుగా భూములను సాగుచేసుకుంటూ బతు కుతున్నామని, అయితే హఠాత్తుగా ఒడిశాకు చెందిన ఓ వ్యక్తి ఈ భూములు వారివంటూ వైసీపీ ప్రభుత్వ హయాంలో అధికారులకు ఫిర్యాదు చేసి రీసర్వేలో వారి పేర్లపై మార్చుకున్నారని, తగు చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని సోంపేట మండలం, కొర్లాం గ్రా మానికి చెందిన రైతులు కోరారు.

# అర్హులైన వారికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 01:** పేదల సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ అన్నారు. సోమవారం ఆదోని మండలం బైచిగేరి గ్రామంలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. బలహీనవర్గాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బెస్త ఓంకార్, మాజీ ఎంపీపీ మురళి, సాదిక్‌వలి, చిన్నస్వామి, వెంకటేష్, దస్తగిరి, నరసప్ప, తిక్కస్వామి, ఆంజనేయులు, అశోక్, అంజి, ఖాసీం, రాజు, బాబురావు, కుప్పగల్ హనుమంతు, దేవేంద్ర పాల్గొన్నారు. అలాగే ఆరేకల్ గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి టీడీపీ నాయకుడు ఉమాపతినాయుడు లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు రంగస్వామినాయుడు, హౌసింగ్ బోర్డు డైరెక్టర్ రామకృష్ణ, రంగన్న, జిందే శంకర మండల అధ్యక్షుడు శివప్ప, రంగన్న, లక్ష్మన్న, భీమ, నాగరాజు, శీన తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆదోని నియోజకవర్గంలో పలు గ్రామాల్లో ఏపీ కురుబ, కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు.ఆలూరు: మండలంలోని అరికెర గ్రామంలో ఎన్టీఆర్ భరోసా కింద పింఛన్లను లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి పంపిణీ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని కూటమి ప్రభుత్వం అమలు



చేస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ శీనప్ప, సొసైటీ అధ్యక్షులు కురువ ఈరన్న, స్థానిక టీడీపీ నాయకులు బొగ్గుల రాముడు, బొగ్గుల ఈరన్న, దబ్బల గాది పాల్గొన్నారు. పత్తికొండ: పేదల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. సోమవారం పట్టణంలోని పాతపేట పెద్ద ఆంజనేయస్వామి ఆలయ ప్రాంతంలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్




**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 01:**విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వేజోన్ ఏర్పాటుతో ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల కోరిక నెరవేరిందని కేంద్ర పౌర విమానాయశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. సోమవారం ఏఎస్‌పేట (బోర్డర్) రైల్వే ట్రాక్ వద్ద ఏర్పాటు చేసిన దక్షిణ కోస్తా రైల్వేజోన్ బోర్డును ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన రైల్వేజోన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విశాఖ రైల్వేజోన్ సాధన కోసం 12 సంవత్సరాలుగా తాను సుదీర్ఘ పోరాటం సాగించినట్లు గుర్తు చేసుకున్నారు. ఈ రోజునుంచే విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ అ?ధికారిక పరిపాలన ప్రాంభమైందన్నారు. నూతన జోన్ ఏర్పాటుతో ఈ ప్రాంత రైల్వే సమస్యలకు స్థానికంగానే త్వరితగతిన పరిష్కారాలు లభిస్తాయన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో జిల్లా అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామన్నారు. అందులో భాగంగానే జిల్లా వ్యాప్తంగా రూ3,300కోట్ల భారీ వ్యయంతో 50కిపైగా రైల్వే ఓవర్ బ్రిడ్జిలు మంజూరైనట్లు చెప్పారు. ఇచ్ఛారంం ప్రాంతానికి కూడా ఒక కీలకమైన ఆర్వోబీ మంజూరైనట్లు తెలిపారు. అలాగే నూతనంగా సాధించిన పూరి–అహ్మదాబాద్ రైలు సేవలను కూడా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విశాఖపట్నంలో 54ఎకరాల్లో సుమారు రూ.450కోట్ల అంచనా వ్యయంతో రైల్వేజోన్ ప్రధాన కార్యాలయ నిర్మాణ పనులు ఇప్పటికే శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఏడు రైల్వేస్టేషన్లు ఖుర్దాడిజిన్ నుంచి విశాఖ డివిజన్‌లోకి వస్తాయని తెలిపారు. రైల్వే జోన్‌ను మంజూరు చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఇందుకు నిరంతరం సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కి జిల్లా ప్రజల తరఫున కృతజ్ఞతలు అని అన్నారు. అనంతరం విశాఖ రైలులో పలాస బయలు దేరారు. రైలులో ప్రయాణిస్తున్న చిన్నారులతో కరచాలనం చేశారు. అంతకుముందు 22వ వార్డులో లబ్ధిదారులకు సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, జనసేన పార్టీ ఇన్‌చార్జ్ దాసరి రాజు, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ కొండా శంకర్‌రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సాలిన డిల్లీ, జడ్ఆర్‌యూ సీసీ మెంబర్ శ్రీనువాస్ రౌలో, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీకతెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక సౌత్ కోస్టు రైల్వేజోన్ ఏర్పాటని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. సౌత్‌కోస్ట్ రైల్వేజోన్ కార్యకలాపాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ మేరకు సోమవారం పలాస రైల్వేస్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. ఎంపీగా గెలుపొందిన నుంచి ఆంధ్రప్రజల ఆత్మగౌరవం కోసం రైల్వేజోన్ ఏర్పాటుకు కృషి చేసినట్లు తెలిపారు. పార్లమెంటులో అనేక మార్లు ఈ అంశాన్ని లేవనెత్తినట్లు చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం రైల్వేజోన్ కోసం ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. కనీసం జోన్‌కు అవసరమైన 54 ఎకరాలు కూడా ఇవ్వలేదన్నారు. ఫలితంగా ఆ ప్రక్రియ ఆగిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైల్వేజోన్ కోసం భూమి కేటాయించారని, వెనువెంటనే కేంద్రం కూడా రూ.450 కోట్ల నిధులు కేటాయించిందన్నారు. పలాస రైల్వేస్టేషన్‌కు ఎంతో భవిష్యత్తు ఉందని తెలిపారు. ఇచ్ఛాపురం, పలాస నుంచి అమరావతి, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు కొత్త రైళ్లు వేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. కొత ?త జోన్‌తో ఉద్దానం ప్రాంతాల్లో ఉన్న అన్నీ రైల్వేస్టేషన్లు అభివృద్ధి చెందుతాయని, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. ఇచ్ఛాపురం నుంచి నాలుగు లైన్లు వేసే ప్రతిపాదన ఉందని, రెండేళ్లలో ఇది కార్యరూపం దాల్చుతుందన్నారు. గతంలోనే తన తండ్రి కింజరాపు ఎర్రన్నాయుడు స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా ఉన్నప్పుడు జిల్లాలో రైల్వేస్టేషన్ల అభివృద్ధికి సంకల్పించారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ.. పలాస కేంద్రీయ విద్యాలయం, ఆర్వోబీ, అక్కుపల్లి రహదారిపై మాజీ మంత్రి విషం చిమ్మారని, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధిపై ఆయన ఏ సమాధానం ఇస్తారని ప్రశ్నించారు. ఎయిర్‌పోర్టు ఏర్పడితే ఉద్దానం ప్రజలకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని, వలసలు వెళ్లకుండా ఇక్కడే ఉద్యోగాలు సంపాదించవచ్చన్నారు. అనంతరం యువజన నాయకుడు ఎం.నరేంద్ర ఆధ్వర్యంలో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే శిరీష భారీ కేకును కటింగ్ చేశారు. అనంతరం వారిని గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబూరావు, నాయకులు లొడగల కామేశ్వరరావుయాదవ్, పీరుకట్ల విఠల్‌రావు, మల్లా శ్రీనివాస్, గాలి కృష్ణారావు, గురిటి సూర్యనారాయణ, బడ్డ నాగరాజు, సప్ప నవీన్ తదితరులు పాల్గొన్నారు. పలాస ఎయిర్‌పోర్టుకు ప్రజలు సహకారం అందించాలని, నిర్మాణం జరిగితే 15 ఏళ్లలో ఈ ప్రాంత భవిష్యత్తు మారిపోతుందని రామ్మోహన్‌నాయుడు అన్నారు. దేశవ్యాప్తంగా 50 ఎయిర్‌పోర్టులు నిర్మాణం లక్ష్యంగా పెట్టుకోవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తనకు టాస్క్ ఇచ్చారని, ఇప్పటికే 9 ఎయిర్‌పోర్టులు ప్రారంభించామన్నారు. మనకు కూడా ఒక ఎయిర్‌పోర్టు ఉండాలనే ఉద్దేశంతో పలాసను ఎంచుకున్నామని తెలిపారు. ఇక్కడ ప్రజల అభివృద్ధి, ఉద్యోగ అవకాశాల కోసం ఎయిర్‌పోర్టు ఆవశ్యకత ఉందన్నారు. శంషాబాద్, భోగాపురంలో జరుగుతున్న విధంగా అభివృద్ధి జరుగుతుందని, భవిష్యత్తు కోసం ఆలోచించి ఎయిర్‌పోర్టుకు సహకరించాలని కోరారు.

# విద్యుత్ సరఫరా లేక వెంటిలేషన్ ఆగి రోగి మృతి

### సూపరింటెండెంట్, ప్రిన్సిపాల్‌ను పిలిపించి ఆరా రోగులు ఇబ్బంది పడకూడదని సూచన

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 01:** జిల్లా సర్వజనాస్పత్రి పరిణాలపై అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ సీరియస్ అయ్యారు. సోమవారం ఆయన ఆస్పత్రి సూపరింటెండెంట్ మల్లీశ్వరి, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ విజయశ్రీతో తన క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు. పెద్దాస్పత్రిలో విద్యుత సరఫరా లేక రోగులు ఇబ్బందులు పడటంపై ఆరాతీశారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఆస్పత్రిలో షెడ్డుకూలడం, చెట్లు పడిపోవడంతో రెండు రోజులుగా విద్యుత సరఫరాలో అంతరాయం ఏర్పడిందని వారు వివరించారు. వెంటనే జనరేటర్ సాయంతో విద్యుత సరఫరాను పునరుద్ధరించామన్నారు. వారి సమాధానంపై సంతృప్తి చెందని ఎమ్మెల్యే.. కొన్ని వార్డులకు ఎందుకు విద్యుత సరఫరా చేయలేదని మండిపడ్డారు. రోగులు ఇబ్బందులు పడడంపై అసహనం వ్యక్తం చేశారు. ఆస్పత్రిలో తరచూ గొడవలు, వీల్‌చైర్లు, సట?ట్రచర్ల కొరతపై ఆరాతీశారు. పెద్దాస్పత్రిలో ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తేవాలన్నారు. రోగులకు ఏ ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.అనంత సర్వజన వైద్యశాలలోని అత్యవసర విభాగంలో వెంటిలేటర్‌పై ఉన్న రోగి మోహన మృతిపై ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటుచేసినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి సోమవారం ప్రకటనలో తెలిపారు. గతనెల 30న పెద్దాస్పత్రిలో విద్యుత సరఫరా నిలిచిపోవడంతో



వెంటిలేటర్‌పైనున్న ధర్మవరం పట్టణానికి చెందిన మోహన మృతిచెందాడు. ‘కరెంట్ పోయింది.. ఊపిరి ఆగింది’ శీర్షికన మే31న ‘ఆంధ్రజ్యోతి’ కథనం ప్రచురించిన విషయం విదితమే. దీనిపై రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు, ఇంటెలిజెన్స విభాగం ఆరాతీసింది. ఈ నేపథ్యంలో మోహన మృతిపై ముగ్గురు వైద్యులతో కమిటీ వేశారు. కమిటీ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటామని డాక్టర్ మల్లీశ్వరి తెలిపారు.

# సినిమా



## చిరంజీవికి అదిరిపోయే కథ చెప్పా.. విన్న తర్వాత ఆయన ఏమన్నారంటే

సుప్రసిద్ధ తెలుగు చలనచిత్ర దర్శకుడు, స్క్రీన్ రైటర్, సంగీత దర్శకుడు, నటుడు ఎస్.వి. కృష్ణారెడ్డి ఓ ఇంటర్వ్యూలో తన అనుభవాలను పంచుకున్నారు. ఎస్.వి. కృష్ణారెడ్డి కొన్ని హాలీవుడ్ సినిమాల నుంచి ప్రేరణ పొంది తాను కూడా అలాంటి కథలను రూపొందించడానికి ప్రయత్నించినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే, తన తెలుగు చిత్రం ఆహ్వానం కథను డైవర్స్ ఇన్విటేషన్ పేరుతో హాలీవుడ్ లో సినిమా చేశా అని వెల్లడించారు. ఆహ్వానంలోని వివాహ నేపథ్యాన్ని మార్చి, పుట్టబోయే బిడ్డ హక్కులు, తల్లిదండ్రుల నుంచి ఆప్యాయత ఆవశ్యకత అనే కొత్త కోణంలో కథను తీర్చిదిద్దినట్లు వివరించారు. ఈ ప్రయోగానికి తనకు మూడు సంవత్సరాలు పట్టిందని ఆయన పేర్కొన్నారు.అనంతరం, డైరెక్టర్స్ అసోసియేషన్‌లో తన సభ్యత్వ అనుభవాలను పంచుకున్నారు. ఐదుగురు పర్మనెంట్ ఆర్టిస్టులు సిఫార్సు చేస్తే తప్ప సభ్యత్వం లభించదని, అయితే అప్పటికే 30కి పైగా చిత్రాలు తీసిన తన సామర్థ్యాన్ని గుర్తించి, తోటి సభ్యులు తన అప్లికేషన్‌ను ఆమోదింపజేసినట్లు తెలిపారు. సినీ నిర్మాణ ప్రక్రియలో అసోసియేషన్ పాటించే కఠినమైన నిబంధనలను ఆయన వివరించారు. షూటింగ్ జరిగే ప్రదేశం, ఐదు విభాగాల పనితీరు, ఏ డిపార్ట్‌మెంట్ పనిని మరొకరు చేయకూడదనే నియమాలు, అలాగే దర్శకుడు, నటులు, కెమెరామెన్ మధ్య సమన్వయం వంటి విషయాలను ఆయన స్పష్టం చేశారు.

మెగాస్టార్ చిరంజీవితో ఒక ప్రాజెక్ట్ ఎందుకు కార్యరూపం దాల్చలేదో కూడా ఎస్.వి. కృష్ణారెడ్డి వెల్లడించారు. చిరంజీవి గారిపై తనకు గౌరవం ఉన్నప్పటికీ, తమ ఇద్దరి ఆలోచనలలో తేడాలున్నాయని, తాను ఎల్లప్పుడూ కొత్తదనాన్ని కోరుకుంటానని ఆయన తెలిపారు. చిరంజీవి గారికి తాను చెప్పిన కథ చాలా అద్భుతంగా ఉందని, అది అడ్వాన్స్‌డ్ కాన్సెప్ట్‌తో కూడినదని అన్నారు కృష్ణారెడ్డి. ఆ కథలో, చిరంజీవి కుటుంబంతో కలిసి టీవీలో ఒక కామిక్ కార్టూన్ సినిమా చూస్తూ ఉంటారు. ఒక అందమైన కార్టూన్ అమ్మాయిని ఒక రాక్షసుడికి బలవంతంగా పెళ్లి చేస్తుండగా, ఆమె "సేవ్ మీ" అని అరుస్తుంది. ఈ అరుపు విని చిరంజీవి టీవీలో నుండి తన చేయి పెట్టి ఆ అమ్మాయిని బయటికి లాగుతారు. ఆ అమ్మాయి రిమోట్ తీసుకుని టీవీని ఆపగానే, కార్టూన్ విలన్స్ వివిధ టీవీలలో ఆమెను వెతకడం మొదలుపెడతారు. ఆ కార్టూన్ అమ్మాయి కథలో ఒక హీరోయిన్‌గా మారుతుందని, ఈ కథ చాలా వినూత్నంగా, అడ్వాన్స్‌డ్‌గా ఉందని ఎస్.వి. కృష్ణారెడ్డి వివరించారు. అయితే ఈ కథ విన్న తర్వాత చిరంజీవి కథ చాలా అడ్వాన్స్‌ గా ఉంది చూద్దాం అన్నారు. కానీ ఆతర్వాత అది పట్టాలెక్కలేదు అని కృష్ణారెడ్డి తెలిపారు.





## వైట్ షుగర్ వర్సెస్ బ్రౌన్ షుగర్.. ఆరోగ్యానికి ఏది మంచిదో తెలుసా?

తయారీ విధానం... తెల్ల చక్కెర బ్రౌన్ షుగర్ రెండూ చెరకు రసం నుండే తయారవుతాయి. తెల్ల చక్కెరను తయారు చేసే ప్రక్రియలో దానిలోని 'మొలాసిస్' అనే జిగట ద్రవాన్ని పూర్తిగా తొలగించి శుద్ధి చేస్తారు. అయితే, బ్రౌన్ షుగర్‌లో ఈ మొలాసిస్‌ను అలాగే ఉంచుతారు లేదా తెల్ల చక్కెరలో మొలాసిస్‌ను కలిపి తయారు చేస్తారు. ఈ మొలాసిస్ కారణంగానే బ్రౌన్ షుగర్‌కు ఆ గోధుమ రంగు బెల్లం వంటి ప్రత్యేకమైన రుచి వస్తుంది.

పోషక విలువలు... పోషక పరంగా చూస్తే, ఈ రెండింటి మధ్య మీరు ఊహించినంత పెద్ద తేడా ఏమీ లేదు. బ్రౌన్ షుగర్‌లో మొలాసిస్ ఉండటం వల్ల అందులో స్వల్ప మొత్తంలో కాల్షియం, పొటాషియం ఐరన్ వంటి ఖనిజాలు ఉంటాయి. అయితే, ఇవి ఎంత తక్కువ మొత్తంలో ఉంటాయంటే, వీటి వల్ల శరీరానికి ప్రత్యేకమైన ఆరోగ్య ప్రయోజనాలేవీ కలగవు. కేలరీల విషయానికి వస్తే.. ఒక టేబుల్ స్పూన్ తెల్ల చక్కెరలో 16 కేలరీలు ఉంటే, బ్రౌన్ షుగర్‌లో 15 కేలరీలు ఉంటాయి. అంటే బరువు తగ్గాలనుకునే వారికి ఈ రెండింటి మధ్య పెద్దగా తేడా ఉండదు.

ఆరోగ్య ప్రభావం... బ్రౌన్ షుగర్ మధుమేహ బాధితులకు సురక్షితం అనేది ఒక పెద్ద అపోహ మాత్రమే. వాస్తవానికి, తెల్ల చక్కెర బ్రౌన్ షుగర్ రెండూ రక్తంలోని చక్కెర స్థాయిలను ఒకే విధంగా పెంచుతాయి. మధుమేహం ఉన్నవారు లేదా స్థూలకాయంతో బాధపడేవారు చక్కెర ఏదైనప్పటికీ దానిని మితంగా తీసుకోవడం లేదా పూర్తిగా దూరంగా ఉండటమే శ్రేయస్కరం. బేకింగ్‌లో విభిన్నమైన రుచి కోసం బ్రౌన్ షుగర్‌ను ఎంచుకోవచ్చు కానీ, కేవలం ఆరోగ్య దృక్కోణం నుండి అది తెల్ల చక్కెర కంటే గొప్పదేమీ కాదు. రంగు మారినంత మాత్రాన చక్కెరలోని తీపి లేదా దాని వల్ల కలిగే అనారోగ్య ముప్పు మారదు. ఆరోగ్యకరమైన జీవితానికి రంగుతో సంబంధం లేకుండా చక్కెర వినియోగాన్ని



తగ్గించడమే ఏకైక మార్గం. గమనిక: ఈ సమాచారం పోషకాహార నిపుణుల విశ్లేషణలు ఆరోగ్య నివేదికల ఆధారంగా రూపొందించబడింది. ఇది కేవలం అవగాహన కోసం మాత్రమే. మధుమేహం లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు తమ డైట్ విషయంలో డాక్టర్ లేదా డైటీషియన్ సలహాలను పాటించడం అత్యవసరం.

## వేసవి స్పెషల్ సీజనల్ ఫ్రూట్ మ్యాజిక్



దక్షిణ భారతదేశంలో పనస వినియోగం చాలా ఎక్కువ. ముఖ్యంగా కేరళలో వందల రకాల పనస చెట్లు ఉన్నాయి. సాధారణంగా పనసకాయతో కూరలు, వేపుళ్లు, చిప్స్, అప్పడాలు, స్వీట్లు తయారు చేయడం మనకు తెలిసిందే. అయితే బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చర్ రీసర్చ్ పనసపై పలు పరిశోధనలు చేసి సరికొత్త ఉత్పత్తులను మార్కెట్‌కు పరిచయం చేసింది.

పనస గుజ్జుతో జ్యూస్, చాక్లెట్లు, బిస్కెట్లను రూపొందించింది. ఇందులో ఎలాంటి చక్కెర గానీ, ప్రిజర్వేటివ్స్ (నిల్వ పదార్థాలు) గానీ ఉపయోగించకపోయినా, ఆరు నెలల వరకు పాడవకుండా నిల్వ ఉండేలా శాస్త్రవేత్తలు దీనిని తయారు చేయడం విశేషం. పనస గింజల పిండితో చేసిన బిస్కెట్లు, గోధుమ పిండితో కలిపిన చాక్లెట్లు కూడా ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలుగా ప్రాచుర్యం పొందుతున్నాయి.

మటన్‌కు ప్రత్యామ్నాయంగా 'పనస'

కరోనా మహమ్మారి తర్వాత ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన బాగా పెరిగింది. ఈ క్రమంలోనే చాలామంది మాంసాహారానికి బదులుగా పనసను ఉపయోగించడం ప్రారంభించారు. దీంతో పనస బిర్యానీ, పనస కూర, పనస కట్లెట్స్ వంటి వంటకాలకు మార్కెట్లో డిమాండ్ విపరీతంగా పెరిగింది.

పనసకాయకు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో విభిన్నమైన గుర్తింపు ఉంది. బెంగాల్‌లో పనసను 'గాచ్ పతా' అని పిలుస్తారు. అంటే "గొర్రె చెట్టు" అని అర్థం. పనస ముక్కల ఆకృతి, రుచి దాదాపు మటన్‌లా ఉండటంతో ఆ పేరు వచ్చింది. బీహార్‌లో కాలా మటన్ తరహాలో పనస కర్రీ వండుతారు. అలాగే గోవాలో కొన్ని రకాల సాంప్రదాయ వంటల్లో చేపలకు బదులుగా పనస ముక్కలను ఉపయోగించడం విశేషం. మన తెలుగు రాష్ట్రాల్లో పనస పొట్టు ఆవకూర, పనసకాయ బిర్యానీ, పనస గింజల వేపుడు వంటివి ప్రత్యేక రుచులుగా ఎంతో గుర్తింపు పొందాయి.

ఆరోగ్య ప్రయోజనాలు

ఆరోగ్యానికి రక్షణ కవచంలా నిలిచే ఎన్నో పోషకాలు పనసలో దాగున్నాయి. దీనిని క్రమం తప్పకుండా ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే.

ఇందులో విటమిన్--సి మరియు యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా కాపాడుతుంది.

పనసలో లభించే పొటాషియం రక్తపోటును అదుపులో ఉంచి, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

ఇందులోని సమృద్ధియైన పీచు పదార్థాలు (ఫైబర్) జీర్ణక్రియను వేగవంతం చేసి, మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తాయి.

బీటా కెరోటిన్ అధికంగా ఉండటం వల్ల కంటిచూపు మెరుగుపడటానికి ఇది ఎంతో మేలు చేస్తుంది.

పనసలో ఉండే కాల్షియం, ఐరన్ వంటి ముఖ్యమైన ఖనిజాలు ఎముకలను బలంగా ఉ ంచడమే కాకుండా, రక్తహీనత రాకుండా కాపాడతాయి.

కేవలం ఒక సాధారణ ఫలంగానే కాకుండా, బిర్యానీలు, స్నాక్స్, హెల్తీ చాక్లెట్ల రూపంలోనూ అలరిస్తున్న పనసను ఈ వేసవిలో అస్సలు మిస్ అవ్వకండి.

## అర్ధరాత్రి ఐసీసీ సంచలన నిర్ణయం.




ఐసీసీ తాజాగా ఒక ఊహించని నిర్ణయం తీసుకుని క్రీడా ప్రపంచాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇప్పటివరకు పలు ప్రపంచకప్ టోర్నమెంట్లలో పాల్గొన్న కెనడా క్రికెట్ బోర్డు పై ఐసీసీ తక్షణమే అమలులోకి వచ్చేలా సస్పెన్షన్ వేటు వేసింది. ఐసీసీ సభ్యత్వ నిబంధనలను, బాధ్యతలను కెనడా క్రికెట్ బోర్డు తీవ్రంగా ఉల్లంఘించిందనే ఆరోపణల నేపథ్యంలో ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు. మే 31న అహ్మదాబాద్‌లో జరిగిన ఐసీసీ బోర్డు సమావేశంలో ఈ కీలక తీర్పు వెలువడింది.కెనడా క్రికెట్ బోర్డును సస్పెండ్ చేస్తున్నట్లు ఐసీసీ ఒక అధికారిక ప్రకటనలో స్పష్టం చేసింది. అయితే ఈ నిషేధం కేవలం అడ్మినిస్ట్రేషన్ కు మాత్రమే పరిమితం కానుంది. దీనివల్ల కెనడా దేశానికి చెందిన క్రికెట్ ఆటగాళ్లకు ఎలాంటి ఇబ్బంది కలగదు. వారు ఎప్పటిలాగే ఐసీసీ నిర్వహించే అన్ని అంతర్జాతీయ టోర్నమెంట్లలో సాధారణంగానే పాల్గొనవచ్చని ఐసీసీ భరోసా ఇచ్చింది. ఆటగాళ్ల భవిష్యత్తు, వారి ఆర్థిక ప్రయోజనాలు దెబ్బతినకుండా ఉ ండటం కోసం ఐసీసీ ఒక ప్రత్యేక నియంత్రణ వ్యవస్థ ద్వారా నిధులను నేరుగా అందజేయనుంది.కెనడా క్రికెట్ బోర్డుపై విధించిన ఈ నిషేధాన్ని ఎత్తివేయడానికి ఐసీసీ కొన్ని కఠినమైన షరతులను విధించింది. బోర్డులోని పరిపాలనా లోపాలను, ఆర్థిక అవకతవకలను పూర్తిగా సరిదిద్దడమే ఈ షరతుల ముఖ్య ఉద్దేశం. కెనడా బోర్డు ఈ దిశగా పనులు చేస్తోందా లేదా అని నిరంతరం గమనించడానికి, పర్యవేక్షించడానికి ఐసీసీ ఒక ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేయబోతోంది. ఆ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగానే భవిష్యత్తులో కెనడా బోర్డు పునరుద్ధరణపై నిర్ణయం తీసుకుంటారు.అహ్మదాబాద్‌లో జరిగిన ఈ ఐసీసీ మీటింగ్‌లో కెనడా నిషేధంతో పాటు మరికొన్ని చారిత్రాత్మక నిర్ణయాలు కూడా తీసుకున్నారు. సాధారణంగా టెస్ట్ మ్యాచ్‌లలో వెలుతురు తక్కువగా ఉన్నప్పుడు ఆటను ముందే ముగించేస్తుంటారు, ఇది ఫ్యాన్స్‌కు తీవ్ర నిరాశ కలిగిస్తుంది. దీనిని నివారించడం కోసం.. మ్యాచ్ సమయంలో వెలుతురు తగ్గినప్పుడు ఇరు జట్ల కెప్టెన్లు అంగీకరిస్తే గనుక, ఎరుపు రంగు బంతికి బదులుగా పింక్ బాల్ ఉపయోగించవచ్చనే సరికొత్త ప్రతిపాదనకు ఐసీసీ ఆమోదం తెలిపింది. దీనివల్ల రాబోయే రోజుల్లో సాధారణ టెస్ట్ మ్యాచ్‌లలో కూడా పింక్ బాల్ మ్యాజిక్ కనిపించనుంది.ఈ కీలక సమావేశంలో పురుషుల టీ20 వరల్డ్ కప్‌కు సంబంధించిన క్వాలిఫైయింగ్ ప్రక్రియపై కూడా చర్చలు జరిగాయి. రాబోయే ప్రపంచకప్ టోర్నీల కోసం ఒక భారీ గ్లోబల్ క్వాలిఫైయర్ టోర్నమెంట్‌ను నిర్వహించే విషయంపై ఐసీసీ సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు. దీనివల్ల అసోసియేట్ దేశాలకు ప్రపంచకప్‌కు అర్హత సాధించేందుకు మరింత సమానమైన అవకాశాలు లభిస్తాయి.

ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకూ లీగ్ క్రికెట్ (ఐపీఎల్, పీఎస్ఎల్, బిగ్ బాష్ వంటి ఫ్రాంచైజీ టోర్నీలు) విపరీతంగా పెరిగిపోతుండటంపై ఐసీసీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అంతర్జాతీయ క్రికెట్ షెడ్యూల్‌కు, ఈ ప్రైవేట్ ఫ్రాంచైజీ లీగ్‌ల షెడ్యూల్‌కు మధ్య సరైన సమతుల్యతను కాపాడటం ఎలా అనే అంశంపై ఐసీసీ దృష్టి సారించింది. లీగ్ క్రికెట్ వల్ల అంతర్జాతీయ మ్యాచులు దెబ్బతినకుండా ఉండేందుకు, దీనిపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేయడానికి ఐసీసీ ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:1-94 nekunampuram,pokur,Prakasam,andhrapradesh 523113Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

## జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.



APTEL/25/A2844

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

క్రిష్ణా | సంపుటి : 02 | సంచిక : 184 మంగళవారం 02- 06 - 2026 | పేజిలు : 4 | వెల. 2



## రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349




**ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలం::క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి:::** ముదినేపల్లి మండల బిజెపి కుటుంబసభ్యులకు తెలియచేసి, బిజెపి పార్టీ తరఫున ప్రతి గ్రామంలోనూ ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్ ఎజంట్స్ గా నియమింపబడిన వారందరూ రేపు సాయంత్రం 5 గంటల లోపు తమ,తమ,ఫాస్పోర్ట్ ఫోటోలతో ముదినేపల్లి బి.జే.పీ.పార్టీ కార్యాలయం వద్దకు వచ్చి అప్లికేషన్ లో తమ సంతకాలు పెట్టి కార్యాలయం నందు ఇవ్వవలసినదిగా అందరికి తెలియ చేయటమైనదని, బూతు లెవెల్ ఏజెంట్స్ అందరికి ఫోన్ ద్వారా తెలియచేశామని,కొంతమంది వచ్చి ఫోటోలు ఇచ్చి అప్లికేషన్ పూర్తి చేశారని మిగిలినవారు రేపు కార్యాలయం కు వచ్చి పూర్తి చెయ్యాలని అందరికి కార్యాలయం నుండి చరవాణి ద్వారా తెలియచేసామని బుధవారం కలెక్టర్ ఆఫీసులో అందించవలసి వున్నది కావున కైకలూరు నియోజక వర్గ కన్వీనీర్ కోటప్రోలు కృష్ణ కలెక్టర్ కార్యాలయం లో అందచేస్తారని, అందరికి ఐ.డీ.కార్డులు జిల్లా కలెక్టర్ జారిచేస్తారని తెలియచేస్తు,ప్రతిఒక్కరికి మీడియా ద్వారా కూడ తెలియచేస్తున్నామని ముదినేపల్లి బూత్ లెవెల్ ఇంచార్జ్ బి.బి.వి.నరసింహారావు అన్నారు

## ప్రభుత్వ విద్యుత్తు సర్వీసులకు నేటి నుంచి ప్రీపెయిడ్

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 01:** ప్రభుత్వ విద్యుత్తు సర్వీసులకు ప్రీపెయిడ్ విధానాన్ని సోమవారం నుంచి అమలు చేయనున్నారు. రాష్ట్రంలోని మూడు డిస్కమ్‌ల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, వాటర్ వర్క్స్, వీధి దీపాలు తదితర సర్వీసులకు ఇప్పటికే స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ విద్యుత్తు సర్వీసుల విద్యుత్తు వినియోగం, బిల్లింగ్ అంశాల్లో పారదర్శకతను పెంపొందించేందుకు వీలుగా స్మార్ట్ మీటర్లను ప్రీపెయిడ్ మీటర్లుగా మార్చారు. ప్రభుత్వ విద్యుత్తు సర్వీసుల బకాయిల సమస్య నుంచి బయటపడేందుకు ఈ నూతన విధానం ఎంతగానో ఉపయోగపడనుంది. ప్రీపెయిడ్ మీటరింగ్ ద్వారా విద్యుత్తు వినియోగాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకునేందుకు, విద్యుత్తు పొదుపు, బిల్లును ఆదా చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. అంతేకాకుండా ప్రీపెయిడ్ మీటర్లతో వినియోగదారుల్లో జవాబుదారీతనం పెరుగుతుంది. ఈ విధానంలో ప్రభుత్వ సర్వీసులన్నింటినీ కొన్ని గ్రూపులుగా ఏర్పాటు చేసి ఈ వాలెట్ ద్వారా రీచార్జి ప్రక్రియను చేపడతారు. ప్రీపెయిడ్ విధానాన్ని అమలు చేయడంలో సీపీడీసీఎల్ ముందంజలో ఉంది. మొత్తం 71,174 ప్రభుత్వ సర్వీసులు ఉండగా, వాటిలో సుమారు 50 వేల సర్వీసులు సోమవారం నుంచి ప్రీపెయిడ్‌లోకి మారనున్నాయి. ఎస్పీడీసీఎల్ పరిధిలో మొత్తం 1.17 లక్షల వరకు ప్రభుత్వ సర్వీసులు ఉండగా, 34,496 సర్వీసులను ప్రీపెయిడ్‌లో మార్చారు. ఈపీడీసీఎల్ పరిధిలో సుమారు 2 లక్షల పైచిలుకు ప్రభుత్వ సర్వీసులు ఉండగా, నాలుగోవంతు మాత్రమే ప్రీపెయిడ్‌లోకి మార్చారు.



## సీబీటీ విధానంలోనే డీఎస్సీ-2025 నిర్వహణ

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 01:** మెగా డీఎస్సీ–2025ను కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలో కట్టుదిట్టమైన భద్రత, నిఘా, పర్యవేక్షణ వ్యవస్థల మధ్య నిర్వహించామని, మాస్ కాపీయింగ్ జరిగే ఆస్కారమే లేదని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. మెగా డీఎస్సీ పరీక్ష నిర్వహణలో మాస్ కాపీయింగ్ జరిగినట్లు జగన్ మీడియాలో ప్రచురితమైన కథనంపై ఆమె ఆదివారం వివరణ ఇచ్చారు. తూర్పుగోదావరి జిల్లాల్లో 11 మంది అభ్యర్థులను మాస్ కాపీయింగ్ కారణంగా అనర్హులుగా ప్రకటించారనే ఆరోపణలు తప్పని కొట్టిపారేశారు. సీబీటీ ద్వారా ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కంప్యూటర్ టెర్మినల్స్, డిజిటల్ మానిటరింగ్, ప్రామాణిక పరీక్షా నిబంధనలు ఉంటాయని వివరించారు. పరీక్ష నిర్వహణ సమయంలో పరీక్షా కేంద్రం నుంచి, పరిశీలన అధికారుల నుంచి, పర్యవేక్షణ సంస్థల నుంచి మాస్ కాపీయింగ్‌కు సంబంధించిన నివేదికలు రాలేదని తేల్చి చెప్పారు. అలానే కొణతాల రోజామణి... బీసీ–డి విభాగంలో మెరిటోరియస్ స్పోర్ట్స్ పర్సన్ లిస్ట్‌లో ఉండడం వల్ల ఎంపిక కాలేదని వివరించారు. అధికారిక రికార్డులను పరిశీలించగా మెగా డీఎస్సీ–2025 నియమాక ప్రక్రియ అంతా చట్టబద్ధమైన విధానాల ప్రకారమే జరిగిందన్నారు. నియామక ప్రక్రియలో కీలకమైన పరీక్షల నిర్వహణ, సర్టిఫికెట్ వెరిఫికేషన్, ఎంపిక విధానాలు, హారిజంటల్ రిజర్వేషన్ల అమలు, ఎంఎ?సపీ రిజర్వేషన్లు, గ్రీవెన్స్ పరిష్కార వ్యవస్థలన్నీ సమర్థులైన అధికారుల ద్వారా నిర్దేశిత నిబంధనల ప్రకారమే జరిగాయని అన్సారియా స్పష్టం చేశారు.

## రాష్ట్రంలో రుతు పవన ముందస్తు వర్షాలు



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 01:**రాష్ట్రంలో రుతుపవన ముందస్తు వర్షాలకు అనువైన వాతావరణం నెలకొంది. దీనికితోడు దక్షిణ ఒడిశాకు ఆనుకొని బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఆవరించింది. విదర్భ నుంచి ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఉత్తరాంధ్ర మీదుగా తూర్పుమధ్య బంగాళాఖాతం వరకు విస్తరించిన ఉపరితలద్రోణి ప్రభావంతో వాతావరణ అనిశ్చితి నెలకొంది. దీంతో కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల ఉరుములు, పిడుగులు, గంటకు 40–50 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులతో వర్షాలు కురిశాయి. వర్షం కురవని ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి ఐదు డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యాయి. పల్నాడు జిల్లా అచ్చెంపేటలో 44.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. కావలిలో 43.9, ఉయ్యూరు, నందిగామలో 43.7, కొప్పెరపాడులో 43.6, కుక్కునూరు, నందనమారెళ్లలో 43.4, దొరవానిసత్రంలో 43.3, కారంచేడులో 43 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రానున్న 24 గంటల్లో కోస్తా, రాయలసీమల్లో అక్కడక్కడా ఉరుములు, పిడుగులు, ఈదురుగాలులతో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే పోలవరం, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, మార్కాపురం, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో 42–44 డిగ్రీలు, మన్యం, అల్లూరి, ఉభయగోదావరి, నంద్యాల, కడప, తిరుపతి జిల్లాల్లో 40–42 డిగ్రీలు, మిగతా జిల్లాల్లో 40డిగ్రీల లోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

## మాజీ సీఎం జగన్‌కు మంత్రి సవిత సవాల్



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 01:**మెగా డీఎస్సీలో అక్రమాలకు తావులేదని మంత్రి సవిత స్పష్టం చేశారు. అవకతవకలు జరిగాయని ఆధారాలు చూపాలని వైఎస్ జగన్‌కు సవాల్ విసిరారు. ఆదివారం అనంతపురంలో ఆమె మీడియాతో మాట్లాడారు. మెగా డీఎస్సీలో వైసీపీ నాయకుల బిడ్డలు టీచర్లుగా ఎంపికై, పాఠాలు చెబుతున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు ఈ రెండేళ్ల పాలనలో వేలాది ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశారన్నారు. జగన్ ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేశారా అని ప్రశ్నించారు. మద్యం షాపుల దగ్గర గురువులను కాపలాపెట్టిన దుర్మార్గుడు జగన్ అని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహించి, 16వేల టీచర్ పోస్టులు భర్తీ చేసిందన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇస్తామని టీడీపీ ప్రకటించడంపై మహిళల నుంచి పెద్దఎత్తున స్పందన వస్తోందన్నారు. దీన్నిచూసి ఓర్వలేని జగన్ డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరతీశారని సవిత మండిపడ్డారు.




# అమ్మో.. జూన్!

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 01:**రాజాంకు చెందిన కృష్ణారావుకు ఇద్దరు పిల్లలు. ఆయన దినసరి కూలీ. పెద్ద అబ్బాయి ఓ ప్రైవేటు కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. రెండో అబ్బాయి పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించాడు. ఇంటర్‌లో ప్రవేశం కల్పించాల్సి ఉంది. ఇద్దరికీ ఫీజుల రూపంలో రూ.50 వేలు కట్టాలి. దీంతో కృష్ణారావు అయోమయంలో పడ్డాడు. అప్పు కోసం ప్రయత్నిస్తున్నాడు. – రాజాంలోని ఓ జూట్ పరిశ్రమలో కార్మికుడుగా ఉన్న పైడితల్లి తన ఇద్దరు పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చదివిస్తున్నాడు. భార్య సైతం ఉపాధి పనులకు వెళుతోంది. జూన్‌లో పిల్లల చదువుల కోసం రూ.30 వేలను అప్పు చేశాడు. 'నాన్నా.. బ్యాగు చిరిగిపోయింది కొత్త బ్యాగు కావాలి. డాడీ నా షూ చాలడం లేదు. కొత్తది కొనాలి. అమ్మా.. వాటర్ బాటిల్, క్యారీయర్ బాగాలేవు. కొత్తవాటిని కొనాల్సిందే..' ప్రస్తుతం ఏ ఇంట విన్నా ఇవే మాటలు చెవిన పడుతున్నాయి. జూన్ రావడంతో విద్యాసంస్థలు ప్రారంభంకానున్నాయి. పిల్లలు తమకు కావాల్సినవన్నీ అడగడం ప్రారంభించారు. స్కూల్ ఫీజులు అదనం. దీంతో పేద, మధ్య తరగతి తల్లిదండ్రులు అప్పుల వేట ప్రారంభించారు.పిల్లల చదువు కోసం తల్లిదండ్రుల యాతన మొదలైంది. ఈ నెల 1న కొన్ని జూనియర్ కాలేజీలు తెరుచుకోగా 12న పాఠశాలలు మొదలు కానున్నాయి. దీంతో జూన్ నెల అంటేనే తల్లిదండ్రులు వణుకుతున్నారు. సాధారణంగా ఒకటో తారీఖు అంటే ప్రతినెలా కాస్త ఆందోళనే.. జూన్ ఒకటి వస్తే మాత్రం మరింత టెన్షన్. రెగ్యులర్ నెల ఖర్చులతో పాటు అదనంగా డబ్బులు కావాల్సి ఉంటుంది. రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకూ చేతిలో పెట్టుకొని రెడీగా ఉండాలి. పిల్లలు పాఠశాలల్లో చేరికతో వారి ఫీజులు, పుస్తకాలు, బ్యాగులు, బూట్లు ఒకటేమిటి అన్ని ఖర్చులు తప్పదు. ఈ నెల ఎలా అధిగమించగలమో అన్న భయం పట్టుకుంది. ఎక్కువ మంది అప్పులను ఆశ్రయిస్తున్నారు. కొందరు ముందుగానే రుణాలు తీసుకున్నారు.

పెరుగుతున్న ఫీజులు..

గత ఏడాది ఓ మోస్తారు ప్రైవేటు పాఠశాలలో ఆరో తరగతి విద్యార్థి ఫీజు రూ.12,000గా ఉండేది. ఈ ఏడాది రూ.20,000 చేసేశారు. చిన్నపాటి ప్రైవేటు పాఠశాలల్లో ప్రాథమిక తరగతులకు రూ.10 వేలు లోపే ఫీజుగా ఉండేది. కానీ కార్పొరేట్ సంస్థల ఫీజులు చూసి ప్రైవేటు పాఠశాలలు సైతం పెంచేస్తున్నాయి. ఇప్పటికే కార్పొరేట్ విద్యాసంస్థలు అడ్మిషన్ల కోసం పీఆర్వోలను రంగంలోకి దించాయి. మరికొన్ని యాజమాన్యాలు నేరుగా విద్యార్థుల తల్లిదండ్రులకే ఫోన్లు చేస్తున్నాయి. ముందస్తుగా ఫీజు కట్టాలని.. అడ్మిషన్లు రాయించుకోవాలని ఒత్తిడి చేస్తున్నాయి. ఆలస్యం చేస్తే అడ్మిషన్లు ఉండవని తేల్చిచెబుతున్నాయి. దీంతో ఆందోళనకు గురవుతున్న తల్లిదండ్రులు ఫీజు కట్టి అడ్మిషన్ రాయించుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒకటో తరగతి నుంచి 3వ తరగతి వరకూ గ్రామీణ ప్రాంతాల్లో రూ.6 వేలు, మండల కేంద్రాల్లో రూ.7,500, పట్టణాల్లో రూ.8,500గా నిర్ధారించారు. 4–5 తరగతులకు గ్రామీణ ప్రాంతాల్లో ఏడాదికి రూ.9 వేలు, పట్టణాల్లో రూ.10,500, జిల్లా కేంద్రంలో రూ.12 వేలు, ఆరో తరగతికి గ్రామీణ ప్రాంతాల్లో రూ.9 వేలు, మండల కేంద్రాల్లో రూ.9,500, జిల్లా కేంద్రాల్లో రూ.11,100లను ఫీజులుగా నిర్ధారించారు. కాగా ఇంతకు మించే డిమాండ్ చేస్తున్నారు.

50 శాతం పెరిగిన ధరలు

నోటు పుస్తకాల ధరలు అమాంతం పెరిగాయి. గత ఏడాది రూ.50గా ఉండే పుస్తకం రూ.75పైమాటే. గత ఏడాది ఆరో తరగతి విద్యార్థులకు రూ.1000 వరకూ నోటుపుస్తకాలకు ఖర్చయ్యేది. ఇప్పుడు పెరిగిన ధరతో రూ.2,000 పైమాటే. ఇది ఒక్క నోటుపుస్తకాలకే. ఇంకా పెన్నులు, పెన్సిళ్లు, ఇతరత్రా వస్తువుల కొనుగోలు అదనం. గత ఏడాది స్కూల్ బ్యాగు రూ.300 వరకూ దొరికేది. ఈ ఏడాది రూ.500 లేనిదే బ్యాగు దొరకదు అని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఇక బూట్లు, క్యారేజ్ బాక్సుల గురించి చెప్పనక్కర్లేదు. విద్యార్థుల రవాణాకు సంబంధించి చార్జీలు కూడా పెరగనున్నాయి. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయని చెబుతూ ప్రైవేటు విద్యాసంస్థలు బస్ చార్జీలను పెంచుతున్నాయి. ఇదే అదునుగా విద్యార్థులను తరలించే ఆటోలు, నాలుగు చక్రాల వాహనాల చార్జీలు సైతం పెంచేశారు. గత ఏడాది ఐదు కిలోమీటర్ల దూరానికి నెలకు రూ.700 తీసుకునేవారు. ఈ ఏడాది రూ.1000 వరకూ తీసుకోవడానికి సిద్ధపడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలైతే మేలుకూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత తల్లికి వందనం సాయం కింద రూ.15 వేలు అందిస్తోంది. ఆపై విద్యార్థులకు తగ్గట్లు ఉపాధ్యాయులను నియమించింది. ఉత్తమ విద్యాబోధన, వెనుకబడిన విద్యార్థులపై దృష్టి, పాఠ్య, నోటు పుస్తకాల కిట్లు, యూనిఫాం, బూట్లు అందిస్తోంది. ఆపై మధ్యాహ్న భోజన పథకాన్ని అమలుచేస్తోంది. రక్షిత మంచినీరు, మరుగుదొడ్ల నిర్వహణ వంటివి చేపడుతోంది. అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పిస్తే ఆర్థిక భారం తగ్గే అవకాశం ఉంది.

# ఆర్‌సీబీ గెలుపుతో వీరంగం చేసిన అభిమానులు



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 01:**ఆర్‌సీబీ అభిమానులు రెచ్చిపోయారు. ఆదివారం జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో ఆర్‌సీబీ గెలుపుతో అభిమానులు చేసిన రచ్చ వీరంగం పలు విమర్శలకు తావిస్తుంది. ఆదివారం రాత్రి 12గంటల సమ యంలో రోడ్లపైకి వచ్చి స్థానిక రాజ్‌విహార్ కూడలి, కిడ్స్ వరల్డ్ వద్ద వీరంగం సృష్టించారు. ఒక్కసారిగా వందలాది మంది అభిమానులు రోడ్లపైకి వచ్చి బాణాసంచా పేలుస్తూ హల్‌చల్ చేశారు. అప్పటి వరకు బార్లలో, రెస్టారెంట్లలో, వైన్‌షాపుల వద్ద మద్యం తాగుతూ మ్యాచ్ తిలకించిన వీరంతా ఆర్‌సీబీ గెలిచిన వెంటనే ఒక్కసారిగా రోడ్లపై పడ్డారు. ఈలలు, కేకలు వేస్తూ, కేరింతలు వేస్తూ బాణాసంచా కాలుస్తూ చేసిన వీరంగం విధ్వంసానికి దారీ తీసింది. డివైడర్లను పగులకొట్టారు. తాగిన మైకంలో ఏం చేస్తున్నామో అర్థం కాని పరిస్థితుల్లో చెల రేగిపోయారు. అర్ధనగ్నంగా డ్యాన్స్ చేస్తూ ఆటో బైక్‌ల స్నేక్ విన్యాసాలతో దారిన పోయే ప్రయాణికులను సైతం అడ్డుకుని విధ్వంసం సృష్టించారు. పోలీసులు పెట్టిన హోర్డింగ్స్‌తో పాటు ప్రైవేటు యాడ్ ఏజెన్సీ చెందిన హోర్డింగ్స్‌ను ధ్వంసం చేశారు. దూర ప్రాంతాలకు వెళ్లే మూడు ప్రైవేటు బస్సుల అద్దాలను పగులకొట్టారు. అర్ధరాత్రి సమయంలో నిద్రలో ఉన్న సమయంలో బస్సు అద్దాలు ధ్వంసం కావడంతో, బయట ఈలలు కేకలు వినిపించడంతో ఏం జరుగుతుందో అర్థం గాక ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. ఈ సంఘటనను చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు.

బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిసినా కూడా..

ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌లో ఏదో ఒక జట్టు గెలుస్తుంది.. అభిమానులు సంబరాలు చేసుకుంటారు... బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిసి కూడా టూటౌన్ పోలీసులు పట్టించుకోలేదు. అర్ధరాత్రి 12 గంటల ప్రాంతంలో అభిమానులంతా రోడ్లపైకి వచ్చి విధ్వంసం చేస్తుంటే.. తాపీగా పది మంది పోలీసులు రోడ్లపైకి వచ్చి అల్లరిమూకలు చెదరగొట్టే ప్రయత్నం చేశారు. వందలాదిగా ఉన్న అభిమానులు ఆ పోలీసులను సైతం లెక్క చేయలేదు. పోలీసుల ఎదుటే బస్సు అద్దాలు పగులకొడుతున్నా కూడా వారు మిన్నకుండిపోయారు. ప్రతిరోజు పెద్ద ఎత్తున విజిబుల్ పోలీసింగ్ చేసే పోలీసు శాఖ ఆదివారం రాత్రి మాత్రం నిద్రమత్తులో ఉన్నారని పలువురు విమర్శలు చేస్తున్నారు. టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ రెండు సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఇంత జరుగుతున్నా కూడా పోలీసులు ఏం చర్యలు తీసు కోకపోవడంతో పలువురు సోషల్ మీడియా వేదికగా విమర్శలు గుప్పిస్తున్నారు. ఒకరిద్దరు పోలీసులు లాఠీచార్జి చేసిన ప్రయత్నం చేసినా కూడా అభిమానులు పెద్ద ఎత్తున ఉండటంతో చేసేదేమీ లేక చూస్తుండిపోయారు.

విధ్వంసం చేసిన వారిపై కేసులు

అభిమానం మాటున అరాచకం చేసిన అల్లరి మూకలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. పలువురు వీడియోలు చిత్రీకరించిన దృశ్యాల ఆధారంగా, సీసీ కెమెరాల ఆధారంగా ఎవెరెవరు ఈవిధ్వంసానికి పాల్పడ్డారో గుర్తిస్తున్నారు. సుమారు 50మంది వివరాలు సేకరించినట్లు తెలిసింది. వీరిలో 10 మందిని సోమవారం రాత్రి అరెస్టుచేసినట్లు సమాచారం. ఈవిషయంపై పోలీసు శాఖ స్పందించకపోవడం విశేషం.

18 మంది అరెస్టు

విజయోత్సవం పేరుతో బీభత్సం చేసిన 18మంది నిందితులను టూటౌన్ పోలీసులు అరెస్టు చేశారు. సీసీ కెమెరాల ఆధారంగా వీరిని గుర్తించి అందరిని స్టేషన్‌కు తరలించి. వీరిపై కేసులు నమోదు చేశారు. వినూత్న రీతిలో వీరిని మున్సిప్ కోర్టు వరకు నడిపించుకుంటూ తీసుకెళ్లారు. తిరిగి అక్కడి నుంచి స్టేషన్‌కు నడిపించుకుంటూ తీసుకొచ్చారు. ప్రభుత్వ ఆస్తులు, ప్రైవేటు ఆస్తులు గానీ ధ్వంసం చేస్తే సహించేది లేదని పోలీసులు హెచ్చరించారు. ఏమైనా వేడుకలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. మిగతా వారికోసం సీసీ కెమెరాలు, వీడియోల ద్వారా ఆదారాలు సేకరిస్తున్నామని వెల్లడించారు.




# అద్దె వాహనాలే దిక్కు..

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 01:** ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమేనా? అన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఇటీవల తరచూ జరుగుతున్న ప్రమాదాలే ఇందుకు కారణం. ఆదివారం తెల్లవారు జామున విశాఖపట్నం గాజువాక వద్ద జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాద సంఘటనతో ప్రయాణికులు మరింత భయభ్రాంతులకు గురవుతున్నారు. ఆగిఉన్న లారీని పార్వతీపురం డిపో బస్సు ఢీ కొనడంతో ముగ్గురు మృతి చెందారు. తొమ్మిది మంది వరకూ గాయాలపాలయ్యారు. మృతుల్లో జిల్లాకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ ఉన్నారు. మరొక డ్రైవర్ విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ ప్రమాదానికి కారణం అతి వేగమా? లేక నిద్ర మత్తా! అన్నది సంబంధిత అధికారులు విచారణలో తేల్చాల్సి ఉంది.

ఇదీ పరిస్థితి..

– జిల్లాలో పార్వతీపురం, సాలూరు, పాలకొండలో ఆర్టీసీ డిపోలున్నాయి. వాటిల్లో అత్యధి కంగా కాలం చెల్లిన బస్సులే ఉన్నట్లు తెలుస్తోంది. అవి తరచూ మరమ్మతులకు గురువు తున్నాయి. మార్గమధ్యలో మొరాయిస్తూ ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో మూడు డిపోల్లోనూ అద్దెబస్సులే ఎక్కువగా నడుస్తున్నాయి.

పార్వతీపురం ఆర్టీసీ డిపోనకు 54 వరకూ సొంత బస్సులున్నాయి. అవి అవన్నీ కాలం చెల్లినవే. ఎప్పుడో 30 ఏళ్ల కిందట కొనుగోలు చేసి ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు బస్సులనే నేటికీ నడిపిస్తున్నారు. ఈ డిపో పరిధిలో 34 అద్దెబస్సులు ఉన్నాయి. జిల్లాలోని పాలకొండ, సాలూరు, తదితర ప్రాం తాలకు వాటిని నడుపుతున్నారు. ఇక్కడి నుంచి విశాఖ, విజయనగరం, విజయ వాడ, రాజమండ్రి వంటి సుదూర ప్రాంతాలకు కూడా సర్వీసులున్నాయి. మొత్తంగా పాత, అద్దె బస్సులు కలిపి 88 ఉండగా రోజుకు 35 వేల కిలో మీటర్లు ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్నాయి.

– సాలూరు ఆర్టీసీ డిపోలో 55 ఆర్టీసీ బస్సులు ఉన్నాయి. 21 అద్దె బస్సులు ఉ న్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాతనే 5 ఎక్స్‌ప్రెస్ బస్సులు కొనుగోలు చేశారు. బస్సులను నిరంతరం పర్యవేక్షిస్తూ.. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నామని డిపో డీఎం ఆచారి తెలిపారు.

– పాలకొండ ఆర్టీసీ డిపో నుంచి వివిధ ప్రాంతాలకు 82 ఆర్టీసీ బస్సులను నడుపుతన్నారు. వీటిలో 18 అల్ట్రాడీలక్స్, ఏడు ఎక్స్ ప్రెస్ సర్వీసులున్నాయి. ఇంద్ర , సూపర్‌లగ్జరీ కూడా ఉంది. పల్లెవెలుగులు 55 వరకు ఉన్నాయి. వీటిలో హైర్ బస్సులు 22 ఉండగా, 60 ఆర్టీసీ సొంత బస్సులు ఉన్నాయి. కాలం చెల్లిన 12 ఆర్టీసీ బస్సులను ఏడాది కింట ఆర్టీసీ యాజమాన్యానికి అప్పగించారు. ఏడాదిన్నర కిందట నాలుగు కొత్త ఎక్స్ ప్రెస్ సర్వీసులను ప్రభుత్వం మంజూరు చేసింది. పూర్తిస్థాయిలో మెకానిక్ సిబ్బంది అందుబాటులో ఉన్నారు. డిపో పరిధిలో ఆర్టీసీ బస్సులు మరమ్మతులకు గురై ప్రయాణికులకు ఇబ్బందులు కలిగించిన సందర్భాల్లేవని ఆర్టీసీ డీఎం బీఎస్ఎన్ మూర్తి తెలిపారు.

– ఆర్టీసీలో కొత్త బస్సుల కొనుగోలు అనేది కాగితాలకే పరిమితమవుతోంది. గత పదేళ్లుగా ఇదే పరిస్థితి ఉన్నా.. పట్టించుకునే వారే కరువయ్యారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు ప్రకటనలకే పరిమితమయ్యారు. దీంతో పార్వతీపురం ఆర్టీసీ డిపోనకు కొత్త బస్సులేవీ రాలేదు. మొత్తంగా ప్రయాణికుల ప్రాణాలను గాలిలో దీపంలా మార్చారు. దీనిపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించి నూతన ఎలక్ట్రికల్ బస్సులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లావాసులు కోరుతున్నారు.

సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడమే లక్ష్యం

ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడమే మా లక్ష్యం. పాత, అద్దెబస్సుల నిర్వహణ విషయాన్ని ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నాం. ప్రభుత్వం, ఉన్నతా ?ధికారుల ఆదేశాల మేరకు ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడుతున్నాం.

# పారిశ్రామికాభివృద్ధికి చర్యలు

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 01:**జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో 'ఒక కుటుంబం – ఒక పారిశ్రామిక వేత్త' కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో సరికొత్త పారిశ్రామిక విప్లవానికి నాంది పలుకుతున్నట్లు చెప్పారు. కొత్తగా వ్యాపారాలు లేదా సూక్ష్మ, మధ్య చిన్నతరహా పరిశ్రమలు స్థాపించాలనుకునే నిరుద్యోగులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఇకపై ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగనవసరం లేదన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్ని సహాయ సహకరాలు పొందొచ్చన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థతో పాటు మెప్మా, పరిశ్రమలశాఖలతో పాటు ఇతర అనుబంధ సంస్థల సమన్వయంతో ఈ కేంద్రం పనిచేస్తుందన్నారు. పీఎం ఉపాధి కల్పన పథకం కింద ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు రూ.20 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు రుణాలు పొందొచ్చన్నారు. పట్టణ ప్రాంతాల వారికి 25 శాతం, గ్రామీణ ప్రాంతాల వారికి 35 శాతం సబ్సిడీ లభిస్తుందని స్పష్టం చేశారు. 'ఒక కుటుంబం – ఒక పారిశ్రామికవేత్త' కేంద్రాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలోని ప్రతి కుటుంబం నుంచి ఒకరు విజయవంతమైన పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దమే లక్ష్యంగా, జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో ఈ వినూత్న కేంద్రాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలకొండ సబ్‌కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, డీఆర్వో కె.హేమలత, తదితరులు పాల్గొన్నారు.ఉపాధి హామీ పథకం అమలులో మన్యం జిల్లా దేశంలోనే అగ్రస్థానంలో నిలిచి సరికొత్త రికార్డు సృష్టించిందని కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎండలు మండుతున్నప్పటికీ జిల్లాలోని చెరువుల్లో పుష్కలంగా నీరు ఉండడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ అద్భుత ప్రగతికి కారణమైన ఉపాధి అధికారులు, సిబ్బందిని అభినందించారు. ఇదే ఉత్సాహంతో మంచి ఫలితాలు సాధించాలని కోరారు. దేవాలయాల పరిసరాల్లో వ్యర్థాలు, ప్లాస్టిక్, పాలిథిన్ సంచులు లేకుండా చూడాలని, వాటిని పూర్తిగా నిషేధించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆధ్యాత్మిక ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని తెలిపారు.



ఈ సమావేశంలో ప్రత్యేక ఉపకలెక్టర్ ఎన్.దిలీప్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.మహిళా సంఘాల బలోపేతానికే ప్రభుత్వం సూపర్ నారీ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిందని కలెక్టర్ తెలిపారు. ఆర్థిక లావాదేవీల్లో పూర్తి పారదర్శకత కోసం ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ప్రవేశపెట్టిన 'మన డబ్బులు – మన లెక్కలు' కార్యక్రమంపై సోమవారం వెంగాపురం గ్రామంలో ర్యాలీ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. సూపర్ నారీ యాప్ ద్వారా వ్యక్తిగత పొదుపు, అప్పులు, చెల్లింపుల వివరాలతో పాటు సంఘ సభ్యుల పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకో వచ్చన్నారు. ఇందులో ఆరోగ్య మిత్ర సేవలను ప్రభుత్వం అదనంగా చేర్చిందన్నారు. న్యాయ మిత్ర ఫీచర్‌ను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. మహిళా సంఘాల ఉత్పత్తుల వివరాలు ఈ యాప్‌లో నమోదు చేసుకోవచ్చన్నారు. బ్యాంక్ లింకేజీలు, స్త్రీ నిధి రుణాలు , అంతర్గత పొదుపు వివరాలను డిజిటలైజ్ చేస్తూ.. సూపర్ నారీ యాప్ వినియోగంపై వీవోఏలు, మండల మహిళా సంఘాల పూర్తి అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ప్రభావతి, ఏపీడీ జయశ్రీ, డీపీఎం రామ్మోహన్, ఏపీఎం రామకృష్ణ, సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో 33 శాతం అసెంబ్లీ టికెట్లు నారీమణులకే

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 01**'రాజకీయాల్లో మహిళలకు పెద్దపీట వేయడమే మా లక్ష్యం.. రాబోయే ఎన్నికల్లో వారికి ఏకంగా 33 శాతం కేటాయిస్తాం.' అని మహానాడు వేదికగా టీడీపీ ప్రకటించడంతో జిల్లాలోని ఆశావహుల్లో సందడి నెలకొంది. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు పూర్తిస్థాయిలో అమలుకాకముందే, తమ పార్టీ తరఫున 33 శాతం టికెట్లను మహిళలకే ఇస్తామని తెలుగుదేశం అధిష్ఠానం స్పష్టం చేయడంతో ఆ పార్టీలోని మహిళా నేతల్లో కొత్త ఉత్సాహం ఉరకలేస్తోంది. ఈ పరిణామం జిల్లా రాజకీయ ముఖచిత్రాన్ని, రాబోయే ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక సమీకరణాలను సమూలంగా మార్చేయనుంది.

మహిళలకు దక్కేవి ఎన్నంటే?

జిల్లా పరిధిలో ప్రస్తుతం ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి, పాతపట్నం, శ్రీకాకుళం, ఆమదాలవలస, నరసన్నపేట, ఎచ్చెర్ల నియోజకవర్గాలు ఉన్నాయి. 33 శాతం మహిళా కోటాను పక్కాగా అమలు చేస్తే ఈ ఎనిమిది నియోజకవర్గ స్థానాల్లో కనీసం 2 లేదా 3 స్థానాలు కచ్చితంగా మహిళలకే కేటాయించాల్సి ఉంటుంది. గత ఎన్నికల్లో పలాస నుంచి గౌతు శిరీష ఒక మహిళా ఎమ్మెల్యేగా గెలుపొందారు. వచ్చే ఎన్నికల నాటికి జిల్లాలో ఆ సంఖ్య మరింత పెరగడం ఖాయంగా కనిపిస్తోంది. పార్టీ కోసం ఏళ్లుగా కష్టపడుతున్న చురుకైన మహిళా నాయకులకు ఇది నిజంగా సువర్ణావకాశం.

నియోజకవర్గాలు పెరిగితే.. కోటా జంప్ !

రాష్ట్ర విభజన చట్టం ప్రకారం రాబోయే అసెంబ్లీ ఎన్నికల నాటికి నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) జరిగే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. అదే జరిగితే అసెంబ్లీ స్థానాల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. అప్పుడు జిల్లా పరిధిలో కొత్తగా మరో రెండు లేదా మూడు నియోజకవర్గాలు ఏర్పడే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అప్పుడు జిల్లాలో మొత్తం స్థానాల సంఖ్య 10 లేదా 11కి చేరుకుంటుంది. పెరిగిన ఆ స్థానాలకు 33 శాతం రిజర్వేషన్‌ను అమలు చేస్తే సిక్కోలు నుంచే ఏకంగా 3 నుంచి 4 స్థానాల్లో మహిళా అభ్యర్థులు బరిలో దిగుతారు. ఇదే జరిగితే జిల్లా రాజకీయ చరిత్రలో అదొక రికార్డు కానుంది. టీడీపీ అధినేత నారా చంద్రబునాయుడు తీసుకున్న ఈ నిర్ణయం పట్ల జిల్లాలోని మహిళా నాయకులు, కార్యకర్తలు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. మహిళా సాధికారత పట్ల టీడీపీకి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అని కొనియాడుతున్నారు.

నిజమైన సాధికారత ఇదే : గౌతు శిరీష, పలాస ఎమ్మెల్యే

చంద్రబాబునాయుడు గారు ఎప్పుడూ మహిళల పక్షపాతి అని చెప్పడానికి ఈ నిర్ణయమే నిదర్శనం. చట్టంతో సంబంధం లేకుండా, మహానాడు వేదికగా 33 శాతం టికెట్లు మహిళలకే ఇస్తామని ప్రకటించడం చారిత్రాత్మకం. స్వర్గీయ ఎన్టీఆర్ గారు ఆస్తిలో హక్కు కల్పిస్తే.. చంద్రబాబు గారు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇచ్చారు. ఇప్పుడు చట్టసభల్లో కూడ ఆ దిశగా అడుగులు పడటం అత్యంత హర్షనీయం. ఈ నిర్ణయం వల్ల గ్రామ స్థాయి నుంచి కష్టపడి పనిచేస్తున్న ఎంతోమంది మహిళా నాయకురాళ్లకు గొప్ప ఊతం లభిస్తుంది. మహిళా సాధికారతకు ఇదొక మైలురాయి.



ఇది టీడీపీకే సాధ్యం : బగ్గ అర్చన, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ

మహిళలను కేవలం ఓటర్లుగానే కాకుండా, చట్టసభల్లో కీలక నిర్ణయాలు తీసుకునే శక్తివంతమైన నాయకులుగా చూడాలన్నదే తెలుగుదేశం పార్టీ దృఢ సంకల్పం. బిల్లుల కోసం ఎదురుచూడకుండా 33 శాతం టికెట్లు మహిళలకే అని ప్రకటించడం మా పార్టీ నిబద్ధతకు నిదర్శనం. రాజకీయాల్లో యువతకు, మహిళలకు అవకాశాలు ఇవ్వడంలో టీడీపీ ఎప్పుడూ ముందుంటుంది. తాజా ప్రకటనతో సిక్కోలు రాజకీయాల్లో రాబోయే రోజుల్లో మహిళా నాయకత్వం మరింత బలోపేతం కావడం ఖాయం.

# పింఛన్లతో ఆర్థిక భరోసా



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 01:**పాచిపెంట మండలం గిరిశిఖర గ్రామం గంగన్నదొరకోనవలస గ్రామంలో సోమవారం మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు, గ్రామస్థులతో ఆమె మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏ అవసరం వచ్చినా తన ఇంటి తలుపుతట్టాలని సూచించారు. ప్రభుత్వం పింఛన్లతో పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు. అనంతరం వందకు పైగా గిరిజన కుటుంబాలు టీడీపీలో చేరాయి. అంతకుముందు మంత్రికి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ' రోజూ పేపర్, టీవీలు, ఫ్లెక్సీల్లో మిమ్మల్ని చూస్తుంటాం. ఇప్పుడు నేరుగా తమ గ్రామానికి వచ్చి.. పింఛన్లు పంపిణీ చేయడం చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉ ంది.' అని గ్రామ గిరిజనులు మంత్రి ఎదుట తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు యుగంధర్, చైర్మన్ సూర్యనారాయణ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.జిల్లాలో పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరిగింది. సచివాలయ సిబ్బంది సోమవారం ఉదయాన్నే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నగదు అందించారు. అయితే పార్వతీపురం, సాలూరు, పాలకొండ అర్బన్ ప్రాంతాల్లో, భామిని, బలిజిపేట, వీరఘట్టాం, గరుగుబిల్లి, మక్కువ మండలాల్లో సర్వర్, సిగ్నల్ సమస్యలు వెంటాడాయి. దీంతో పింఛన్ల పంపిణీలో జాప్యం నెలకొంది. లబ్ధిదారులు చాలాసేపు నిరీక్షించాల్సి వచ్చింది. జిల్లాలోని 1.37 లక్షల పింఛన్లకు గాను ప్రభుత్వం రూ. 59.30 కోట్లు విడుదల చేసింది. సర్వర్ సమస్య కారణంగా తొలిరోజు 1,10,433 పింఛన్లనే పంపిణీ చేశారు. మొత్తంగా 79 శాతం మేర పంపిణీ జరిగింది.

## యువకులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 01:** పల్లెల్లో ప్రతి యువకుడు పారిశ్రామికవేత్తగా ఎదగాలని ముఖ్యమం త్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు పనిచేస్తున్నారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కొండకిండాం రెవెన్యూ పరిధిలో ఏర్పాటు చేయనున్న ఎంఎస్ఎంఈ పార్కును ఆయన సోమవారం పరిశీలిం చి.. పురోగతిపై అధికారులతో సమీక్షించారు. సుమారు 60 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న ఈ ఎంఎస్ఎంఈ పార్కును తొలివిడత 26 ఎకరాల్లో చేపట్టిన పారిశ్రామిక ముఖ చిత్రాన్ని పరిశీలించారు. నేల చదును, అంతర్గత రహదారుల ఏర్పాటు, విద్యుత్, నీటి సరఫరా తదితర సదుపాయాల కల్పనను అధికా రులను అడిగి తెలుసుకున్నారు. పార్కుల బ్లాక్‌సైజు, పారిశ్రామిక వేత్తలకు భూ కేటాయింపుల వివరాలపై చర్చించి.. పలు సూచనలు చేశారు. ఆసక్తి ఉన్న స్థానిక పారిశ్రామికవేత్తలు, వ్యాపా రులు, సమగ్ర ప్రాజెక్టు నివేదిక తో ఏపీఎంఎస్ఎంఈ డవలప్ మెంట్ పోర్టల్ ద్వారా దరఖా స్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ వి.కృష్ణప్రసాద్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ కరుణాకర్, జేఈఈ రాజేష్, తహసీల్దార్ డోలా రాజేశ్వరరావు, సీఐ సన్యాసినాయుడుతోపాటు గజపతినగరం జనసేన పార్టీ ఇన్‌చార్జి మర్రాపు సురేష్, పార్టీ మండల అధ్యక్షుడు రాపాక అచ్చంనాయుడు, మాజీ జడ్పీటీసీ బండారు బాలాజీ, టీడీపీ మహిళా అధ్యక్షురాలు ముంజేటి పార్వ తి, నంబూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 01:** ప్రజల నుంచి వచ్చిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. సోమవారం జడ్పీ సమావేశ మందిరంలో గ్రీవెన్స్‌ను జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌తో కలిసి నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వరి నుంచి 164 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాణ్యమైన సమాచారంతో అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలన్నారు. కార్యక్ర మంలో డీఆర్వో వి.విశ్వేశ్వరరావు, ఉప కలెకర్ పద్మావతి, డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. కొన్ని వినతులు ఇలా..

'తాగునీరు లేక అల్లాడుతున్నాం'తాగునీరు లేక అల్లాడుతున్నామని, తగు చర్యలు తీసుకుని ఆదుకోవాలని శ్రీకాకుళం రూరల్ మండలం పెద్దపాడు వద్ద ఉన్న జాడపేట గ్రామ మహిళలు వేడు కున్నారు. ఈమేరకు గ్రీవెన్స్‌సెల్‌కు వచ్చి కలెక్టర్‌కు విన తిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో గ్రామంలో కుళా యిలు, మంచినీటి సదుపాయం కల్పించారన్నారు. అనం తరం వచ్చిన వైసీపీ పాలనలో నిర్లక్ష్యం వహించా రన్నారు. బోర్లు పాడయ్యాయని, నీటి ట్యాంకుకు 10 రోజులకు ఒకసారి నింపుతున్నారని ఆయన దృష్టికి తీసు కువెళ్లారు. తక్షణం చర్యలు తీసుకుని తాగునీటి సరఫరాను పునరుద్ధ రించాలని వేడుకున్నారు.

'పనులు చేయకుండా నిధులు స్వాహా చేస్తున్నారు'గ్రామంలో ఎటువంటి పనులు చేయకుండా దొంగ లెక్కలు చూపించి పంచాయతీ నిధులు స్వాహా చేస్తు న్నారని కోటబొమ్మాళి మండలం రేగులపాడు పంచా యతీకి చెందిన యువకులు ఫిర్యాదు చేశారు. ఈ మేర కు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. చెత్తను డంపిం గ్ యార్డుకు తరలించకుండా చెరువు వద్ద వేసి చెరు వును కప్పి ఆక్రమణలకు పాల్పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. గతంలో ఫిర్యాదు చేసినా పట్టిం చుకోలేదన్నారు. తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

'రీసర్వేలో భూములను మార్చేశారు' తరతరాలుగా భూములను సాగుచేసుకుంటూ బతు కుతున్నామని, అయితే హఠాత్తుగా ఒడిశాకు చెందిన ఓ వ్యక్తి ఈ భూములు వారివంటూ వైసీపీ ప్రభుత్వ హయాంలో అధికారులకు ఫిర్యాదు చేసి రీసర్వేలో వారి పేర్లపై మార్చుకున్నారని, తగు చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని సోంపేట మండలం, కొర్లాం గ్రా మానికి చెందిన రైతులు కోరారు.

# లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 01:** పేదల సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ అన్నారు. సోమవారం ఆదోని మండలం బైచిగేరి గ్రామంలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. బలహీనవర్గాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బెస్త ఓంకార్, మాజీ ఎంపీపీ మురళి, సాదిక్‌వలి, చిన్నస్వామి, వెంకటేష్, దస్తగిరి, నరసప్ప, తిక్కస్వామి, ఆంజనేయులు, అశోక్, అంజి, ఖాసీం, రాజు, బాబురావు, కుప్పగల్ హనుమంతు, దేవేంద్ర పాల్గొన్నారు. అలాగే ఆరేకల్ గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి టీడీపీ నాయకుడు ఉమాపతినాయుడు లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు రంగస్వామినాయుడు, హౌసింగ్ బోర్డు డైరెక్టర్ రామకృష్ణ, రంగన్న, జిందే శంకర మండల అధ్యక్షుడు శివప్ప, రంగన్న, లక్ష్మన్న, భీమ, నాగరాజు, శీన తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆదోని నియోజకవర్గంలో పలు గ్రామాల్లో ఏపీ కురుబ, కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు.ఆలూరు: మండలంలోని అరికెర గ్రామంలో ఎన్టీఆర్ భరోసా కింద పింఛన్లను లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి పంపిణీ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ శీనప్ప, సొసైటీ అధ్యక్షులు కురువ ఈరన్న, స్థానిక టీడీపీ నాయకులు బొగ్గుల రాముడు, బొగ్గుల ఈరన్న, దబ్బుల గాది పాల్గొన్నారు. పత్తికొండ: పేదల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. సోమవారం పట్టణంలోని పాతపేట పెద్ద ఆంజనేయస్వామి ఆలయ ప్రాంతంలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర ప్రజల కోరిక నెరవేరింది



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 01:**విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వేజోన్ ఏర్పాటుతో ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల కోరిక నెరవేరిందని కేంద్ర పౌర విమానాయశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. సోమవారం ఏఎస్‌పేట (బోర్డర్) రైల్వే ట్రాక్ వద్ద ఏర్పాటు చేసిన దక్షిణ కోస్తా రైల్వేజోన్ బోర్డును ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన రైల్వేజోన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విశాఖ రైల్వేజోన్ సాధన కోసం 12 సంవత్సరాలుగా తాను సుదీర్ఘ పోరాటం సాగించినట్లు గుర్తు చేసుకున్నారు. ఈ రోజునుంచే విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ అ?ధికారిక పరిపాలన ప్రాంభమైందన్నారు. నూతన జోన్ ఏర్పాటుతో ఈ ప్రాంత రైల్వే సమస్యలకు స్థానికంగానే త్వరితగతిన పరిష్కారాలు లభిస్తాయన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో జిల్లా అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామన్నారు. అందులో భాగంగానే జిల్లా వ్యాప్తంగా రూ3,300కోట్ల భారీ వ్యయంతో 50కిపైగా రైల్వే ఓవర్ బ్రిడ్జిలు మంజూరైనట్లు చెప్పారు. ఇచ్ఛారం ప్రాంతానికి కూడా ఒక కీలకమైన ఆర్వోబీ మంజూరైనట్లు తెలిపారు. అలాగే నూతనంగా సాధించిన పూరి-అహ్మదాబాద్ రైలు సేవలను కూడా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విశాఖపట్నంలో 54ఎకరాల్లో సుమారు రూ.450కోట్ల అంచనా వ్యయంతో రైల్వేజోన్ ప్రధాన కార్యాలయ నిర్మాణ పనులు ఇప్పటికే శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఏడు రైల్వేస్టేషన్న్లు ఖుర్దాడివిజన్ నుంచి విశాఖ డివిజన్‌లోకి వస్తాయని తెలిపారు. రైల్వే జోన్‌ను మంజూరు చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఇందుకు నిరంతరం సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కి జిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు అని అన్నారు. అనంతరం విశాఖ రైలులో పలాస బయలు దేరారు. రైలులో ప్రయాణిస్తున్న చిన్నారులతో కరచాలనం చేశారు. అంతకుముందు 22వ వార్డులో లబ్ధిదారులకు సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, జనసేన పార్టీ ఇన్‌చార్జ్ దాసరి రాజు, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ కొండా శంకర్‌రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సాలిన డిల్లీ, జడ్ఆర్‌యూ సీసీ మెంబర్ శ్రీనువాస్ రౌలో, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీకతెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక సౌత్ కోస్టు రైల్వేజోన్ ఏర్పాటని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. సౌత్‌కోస్ట్ రైల్వేజోన్ కార్యకలాపాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ మేరకు సోమవారం పలాస రైల్వేస్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. ఎంపీగా గెలుపొందిన నుంచి ఆంధ్రప్రజల ఆత్మగౌరవం కోసం రైల్వేజోన్ ఏర్పాటుకు కృషి చేసినట్లు తెలిపారు. పార్లమెంటులో అనేక మార్లు ఈ అంశాన్ని లేవనెత్తినట్లు చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం రైల్వేజోన్ కోసం ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. కనీసం జోన్‌కు అవసరమైన 54 ఎకరాలు కూడా ఇవ్వలేదన్నారు. ఫలితంగా ఆ ప్రక్రియ ఆగిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైల్వేజోన్ కోసం భూమి కేటాయించారని, వెనువెంటనే కేంద్రం కూడా రూ.450 కోట్ల నిధులు కేటాయించిందన్నారు. పలాస రైల్వేస్టేషన్‌కు ఎంతో భవిష్యత్తు ఉందని తెలిపారు. ఇచ్ఛాపురం, పలాస నుంచి అమరావతి, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు కొత్త రైళ్లు వేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. కొత ?త జోన్‌తో ఉద్దానం ప్రాంతాల్లో ఉన్న అన్నీ రైల్వేస్టేషన్లు అభివృద్ధి చెందుతాయని, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. ఇచ్ఛాపురం నుంచి నాలుగు లైన్లు వేసే ప్రతిపాదన ఉందని, రెండేళ్లలో ఇది కార్యరూపం దాల్చుతుందన్నారు. గతంలోనే తన తండ్రి కింజరాపు ఎర్రన్నాయుడు స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా ఉన్నప్పుడు జిల్లాలో రైల్వేస్టేషన్ల అభివృద్ధికి సంకల్పించారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ.. పలాస కేంద్రీయ విద్యాలయం, ఆర్వోబీ, అక్కుపల్లి రహదారిపై మాజీ మంత్రి విషం చిమ్మారని, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధిపై ఆయన ఏ సమాధానం ఇస్తారని ప్రశ్నించారు. ఎయిర్‌పోర్టు ఏర్పడితే ఉద్దానం ప్రజలకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని, వలసలు వెళ్లకుండా ఇక్కడే ఉద్యోగాలు సంపాదించవచ్చన్నారు. అనంతరం యువజన నాయకుడు ఎం.నరేంద్ర ఆధ్వర్యంలో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే శిరీష భారీ కేకును కటింగ్ చేశారు. అనంతరం వారిని గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబూరావు, నాయకులు లొడగల కామేశ్వరరావుయాదవ్, పీరుకట్ల విఠల్‌రావు, మల్లా శ్రీనివాస్, గాలి కృష్ణారావు, గురిటి సూర్యనారాయణ, బడ్డ నాగరాజు, సప్ప నవీన్ తదితరులు పాల్గొన్నారు. పలాస ఎయిర్‌పోర్టుకు ప్రజలు సహకారం అందించాలని, నిర్మాణం జరిగితే 15 ఏళ్లలో ఈ ప్రాంత భవిష్యత్తు మారిపోతుందని రామ్మోహన్‌నాయుడు అన్నారు. దేశవ్యాప్తంగా 50 ఎయిర్‌పోర్టులు నిర్మాణం లక్ష్యంగా పెట్టుకోవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తనకు టాస్క్ ఇచ్చారని, ఇప్పటికే 9 ఎయిర్‌పోర్టులు ప్రారంభించామన్నారు. మనకు కూడా ఒక ఎయిర్‌పోర్టు ఉండాలనే ఉద్దేశంతో పలాసను ఎంచుకున్నామని తెలిపారు. ఇక్కడ ప్రజల అభివృద్ధి, ఉద్యోగ అవకాశాల కోసం ఎయిర్‌పోర్టు ఆవశ్యకత ఉందన్నారు. శంషాబాద్, భోగాపురంలో జరుగుతున్న విధంగా అభివృద్ధి జరుగుతుందని, భవిష్యత్తు కోసం ఆలోచించి ఎయిర్‌పోర్టుకు సహకరించాలని కోరారు.

# మోహన మృతిపై విచారణ కమిటీ ఏర్పాటు

### సూపరింటెండెంట్, ప్రిన్సిపాల్‌ను పిలిపించి ఆరా

### రోగులు ఇబ్బంది పడకూడదని సూచన

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 01:** జిల్లా సర్వజనాస్పత్రి పరిణాలపై అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ సీరియస్ అయ్యారు. సోమవారం ఆయన ఆస్పత్రి సూపరింటెండెంట్ మల్లీశ్వరి, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ విజయశ్రీతో తన క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు. పెద్దాస్పత్రిలో విద్యుత సరఫరా లేక రోగులు ఇబ్బందులు పడటంపై ఆరాతీశారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఆస్పత్రిలో షెడ్డుకూలడం, చెట్లు పడిపోవడంతో రెండు రోజులుగా విద్యుత సరఫరాలో అంతరాయం ఏర్పడిందని వారు వివరించారు. వెంటనే జనరేటర్ సాయంతో విద్యుత సరఫరాను పునరుద్ధరించామన్నారు. వారి సమాధానంపై సంతృప్తి చెందని ఎమ్మెల్యే.. కొన్ని వార్డులకు ఎందుకు విద్యుత సరఫరా చేయలేదని మండిపడ్డారు. రోగులు ఇబ్బందులు పడడంపై అసహనం వ్యక్తం చేశారు. ఆస్పత్రిలో తరచూ గొడవలు, వీల్‌చైర్లు, సట?ట్రచర్ల కొరతపై ఆరాతీశారు. పెద్దాస్పత్రిలో ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తేవాలన్నారు. రోగులకు ఏ ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.అనంత సర్వజన వైద్యశాలలోని అత్యవసర విభాగంలో వెంటిలేటర్‌పై ఉన్న రోగి మోహన మృతిపై ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటుచేసినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి సోమవారం ప్రకటనలో తెలిపారు. గతనెల 30న పెద్దాస్పత్రిలో విద్యుత సరఫరా నిలిచిపోవడంతో



వెంటిలేటర్‌పైనున్న ధర్మవరం పట్టణానికి చెందిన మోహన మృతిచెందాడు. 'కరెంట్ పోయింది.. ఊపిరి ఆగింది' శీర్షికన మే31న 'ఆంధ్రజ్యోతి' కథనం ప్రచురించిన విషయం విదితమే. దీనిపై రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు, ఇంటెలిజెన్స విభాగం ఆరాతీసింది. ఈ నేపథ్యంలో మోహన మృతిపై ముగ్గురు వైద్యులతో కమిటీ వేశారు. కమిటీ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటామని డాక్టర్ మల్లీశ్వరి తెలిపారు.

# సినిమా



## చిరంజీవికి అదిరిపోయే కథ చెప్పా.. విన్న తర్వాత ఆయన ఏమన్నారంటే

సుప్రసిద్ధ తెలుగు చలనచిత్ర దర్శకుడు, స్క్రీన్ రైటర్, సంగీత దర్శకుడు, నటుడు ఎస్.వి. కృష్ణారెడ్డి ఓ ఇంటర్వ్యూలో తన అనుభవాలను పంచుకున్నారు. ఎస్.వి. కృష్ణారెడ్డి కొన్ని హాలీవుడ్ సినిమాల నుంచి ప్రేరణ పొంది తాను కూడా అలాంటి కథలను రూపొందించడానికి ప్రయత్నించినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే, తన తెలుగు చిత్రం ఆహ్వానం కథను డైవర్స్ ఇన్విటేషన్ పేరుతో హాలీవుడ్ లో సినిమా చేశా అని వెల్లడించారు. ఆహ్వానంలోని వివాహ నేపథ్యాన్ని మార్చి, పుట్టబోయే బిడ్డ హక్కులు, తల్లిదండ్రుల నుంచి ఆప్యాయత ఆవశ్యకత అనే కొత్త కోణంలో కథను తీర్చిదిద్దినట్లు వివరించారు. ఈ ప్రయోగానికి తనకు మూడు సంవత్సరాలు పట్టిందని ఆయన పేర్కొన్నారు.అనంతరం, డైరెక్టర్స్ అసోసియేషన్‌లో తన సభ్యత్వ అనుభవాలను పంచుకున్నారు. ఐదుగురు పర్మనెంట్ ఆర్టిస్టులు సిఫార్సు చేస్తే తప్ప సభ్యత్వం లభించదని, అయితే అప్పటికే 30కి పైగా చిత్రాలు తీసిన తన సామర్థ్యాన్ని గుర్తించి, తోటి సభ్యులు తన అప్లికేషన్‌ను ఆమోదింపజేసినట్లు తెలిపారు. సినీ నిర్మాణ ప్రక్రియలో అసోసియేషన్ పాటించే కఠినమైన నిబంధనలను ఆయన వివరించారు. షూటింగ్ జరిగే ప్రదేశం, ఐదు విభాగాల పనితీరు, ఏ డిపార్ట్‌మెంట్ పనిని మరొకరు చేయకూడదనే నియమాలు, అలాగే దర్శకుడు, నటులు, కెమెరామెన్ మధ్య సమన్వయం వంటి విషయాలను ఆయన స్పష్టం చేశారు.

మెగాస్టార్ చిరంజీవితో ఒక ప్రాజెక్ట్ ఎందుకు కార్యరూపం దాల్చలేదో కూడా ఎస్.వి. కృష్ణారెడ్డి వెల్లడించారు. చిరంజీవి గారిపై తనకు గౌరవం ఉన్నప్పటికీ, తమ ఇద్దరి ఆలోచనలలో తేడాలున్నాయని, తాను ఎల్లప్పుడూ కొత్తదనాన్ని కోరుకుంటానని ఆయన తెలిపారు. చిరంజీవి గారికి తాను చెప్పిన కథ చాలా అద్భుతంగా ఉందని, అది అడ్వాన్స్‌డ్ కాన్సెప్ట్‌తో కూడినదని అన్నారు కృష్ణారెడ్డి. ఆ కథలో, చిరంజీవి కుటుంబంతో కలిసి టీవీలో ఒక కామిక్ కార్టూన్ సినిమా చూస్తూ ఉంటారు. ఒక అందమైన కార్టూన్ అమ్మాయిని ఒక రాక్షసుడికి బలవంతంగా పెళ్లి చేస్తుండగా, ఆమె “సేవ్ మీ” అని అరుస్తుంది. ఈ అరుపు విని చిరంజీవి టీవీలో నుండి తన చేయి పెట్టి ఆ అమ్మాయిని బయటికి లాగుతారు. ఆ అమ్మాయి రిమోట్ తీసుకుని టీవీని ఆపగానే, కార్టూన్ విలన్స్ వివిధ టీవీలలో ఆమెను వెతకడం మొదలుపెడతారు. ఆ కార్టూన్ అమ్మాయి కథలో ఒక హీరోయిన్‌గా మారుతుందని, ఈ కథ చాలా వినూత్నంగా, అడ్వాన్స్‌డ్‌గా ఉందని ఎస్.వి. కృష్ణారెడ్డి వివరించారు. అయితే ఈ కథ విన్న తర్వాత చిరంజీవి కథ చాలా అడ్వాన్స్ గా ఉంది చూద్దాం అన్నారు. కానీ ఆతర్వాత అది పట్టాలెక్కలేదు అని కృష్ణారెడ్డి తెలిపారు.



## వైట్ షుగర్ వర్సెస్ బ్రౌన్ షుగర్.. ఆరోగ్యానికి ఏది మంచిదో తెలుసా?

తయారీ విధానం... తెల్ల చక్కెర బ్రౌన్ షుగర్ రెండూ చెరకు రసం నుండే తయారవుతాయి. తెల్ల చక్కెరను తయారు చేసే ప్రక్రియలో దానిలోని ‘మొలాసిస్’ అనే జిగట ద్రవాన్ని పూర్తిగా తొలగించి శుద్ధి చేస్తారు. అయితే, బ్రౌన్ షుగర్‌లో ఈ మొలాసిస్‌ను అలాగే ఉంచుతారు లేదా తెల్ల చక్కెరలో మొలాసిస్‌ను కలిపి తయారు చేస్తారు. ఈ మొలాసిస్ కారణంగానే బ్రౌన్ షుగర్‌కు ఆ గోధుమ రంగు బెల్లం వంటి ప్రత్యేకమైన రుచి వస్తుంది.

పోషక విలువలు... పోషక పరంగా చూస్తే, ఈ రెండింటి మధ్య మీరు ఊహించినంత పెద్ద తేడా ఏమీ లేదు. బ్రౌన్ షుగర్‌లో మొలాసిస్ ఉండటం వల్ల అందులో స్వల్ప మొత్తంలో కాల్షియం, పొటాషియం ఐరన్ వంటి ఖనిజాలు ఉంటాయి. అయితే, ఇవి ఎంత తక్కువ మొత్తంలో ఉంటాయంటే, వీటి వల్ల శరీరానికి ప్రత్యేకమైన ఆరోగ్య ప్రయోజనాలేవీ కలగవు. కేలరీల విషయానికి వస్తే.. ఒక టేబుల్ స్పూన్ తెల్ల చక్కెరలో 16 కేలరీలు ఉంటే, బ్రౌన్ షుగర్‌లో 15 కేలరీలు ఉంటాయి. అంటే బరువు తగ్గాలనుకునే వారికి ఈ రెండింటి మధ్య పెద్దగా తేడా ఉండదు.

ఆరోగ్య ప్రభావం... బ్రౌన్ షుగర్ మధుమేహ బాధితులకు సురక్షితం అనేది ఒక పెద్ద అపోహ మాత్రమే. వాస్తవానికి, తెల్ల చక్కెర బ్రౌన్ షుగర్ రెండూ రక్తంలోని చక్కెర స్థాయిలను ఒకే విధంగా పెంచుతాయి. మధుమేహం ఉన్నవారు లేదా స్థూలకాయంతో బాధపడేవారు చక్కెర ఏదైనప్పటికీ దానిని మితంగా తీసుకోవడం లేదా పూర్తిగా దూరంగా ఉండటమే శ్రేయస్కరం. బేకింగ్‌లో విభిన్నమైన రుచి కోసం బ్రౌన్ షుగర్‌ను ఎంచుకోవచ్చు కానీ, కేవలం ఆరోగ్య దృక్కోణం నుండి అది తెల్ల చక్కెర కంటే గొప్పదేమీ కాదు. రంగు మారినంత మాత్రాన చక్కెరలోని తీపి లేదా దాని వల్ల కలిగే అనారోగ్య ముప్పు మారదు. ఆరోగ్యకరమైన జీవితానికి రంగుతో సంబంధం లేకుండా చక్కెర వినియోగాన్ని



తగ్గించడమే ఏకైక మార్గం. గమనిక: ఈ సమాచారం పోషకాహార నిపుణుల విశ్లేషణలు ఆరోగ్య నివేదికల ఆధారంగా రూపొందించబడింది. ఇది కేవలం అవగాహన కోసం మాత్రమే. మధుమేహం లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు తమ డైట్ విషయంలో డాక్టర్ లేదా డైటీషియన్ సలహాలను పాటించడం అత్యవసరం.

## వేసవి స్పెషల్ సీజనల్ ఫ్రూట్ మ్యాజిక్



దక్షిణ భారతదేశంలో పనస వినియోగం చాలా ఎక్కువ. ముఖ్యంగా కేరళలో వందల రకాల పనస చెట్లు ఉన్నాయి. సాధారణంగా పనసకాయతో కూరలు, వేపుళ్లు, చిప్స్, అప్పడాలు, స్వీట్లు తయారు చేయడం మనకు తెలిసిందే. అయితే బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చర్ రీసర్చ్ పనసపై పలు పరిశోధనలు చేసి సరికొత్త ఉత్పత్తులను మార్కెట్‌కు పరిచయం చేసింది.

పనస గుజ్జుతో జ్యూస్, చాక్లెట్లు, బిస్కెట్లను రూపొందించింది. ఇందులో ఎలాంటి చక్కెర గానీ, ప్రిజర్వేటివ్స్ (నిల్వ పదార్థాలు) గానీ ఉపయోగించకపోయినా, ఆరు నెలల వరకు పాడవకుండా నిల్వ ఉండేలా శాస్త్రవేత్తలు దీనిని తయారు చేయడం విశేషం. పనస గింజల పిండితో చేసిన బిస్కెట్లు, గోధుమ పిండితో కలిపిన చాక్లెట్లు కూడా ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలుగా ప్రాచుర్యం పొందుతున్నాయి.

మటన్‌కు ప్రత్యామ్నాయంగా ‘పనస’

కరోనా మహమ్మారి తర్వాత ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన బాగా పెరిగింది. ఈ క్రమంలోనే చాలామంది మాంసాహారానికి బదులుగా పనసను ఉపయోగించడం ప్రారంభించారు. దీంతో పనస బిర్యానీ, పనస కూర, పనస కట్లెట్స్ వంటి వంటకాలకు మార్కెట్లో డిమాండ్ విపరీతంగా పెరిగింది.

పనసకాయకు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో విభిన్నమైన గుర్తింపు ఉంది. బెంగాల్‌లో పనసను ‘గాచ్ పతా’ అని పిలుస్తారు. అంటే “గొర్రె చెట్టు” అని అర్థం. పనస ముక్కల ఆకృతి, రుచి దాదాపు మటన్‌లా ఉండటంతో ఆ పేరు వచ్చింది. బీహార్‌లో కాలా మటన్ తరహాలో పనస క్రరీ వండుతారు. అలాగే గోవాలో కొన్ని రకాల సాంప్రదాయ వంటల్లో చేపలకు బదులుగా పనస ముక్కలను ఉపయోగించడం విశేషం. మన తెలుగు రాష్ట్రాల్లో పనస పొట్టు ఆవకూర, పనసకాయ బిర్యానీ, పనస గింజల వేపుడు వంటివి ప్రత్యేక రుచులుగా ఎంతో గుర్తింపు పొందాయి.

ఆరోగ్య ప్రయోజనాలు

ఆరోగ్యానికి రక్షణ కవచంలా నిలిచే ఎన్నో పోషకాలు పనసలో దాగున్నాయి. దీనిని క్రమం తప్పకుండా ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే.

ఇందులో విటమిన్--సి మరియు యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా కాపాడుతుంది.

పనసలో లభించే పొటాషియం రక్తపోటును అదుపులో ఉంచి, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

ఇందులోని సమృద్ధియైన పీచు పదార్థాలు (ఫైబర్) జీర్ణక్రియను వేగవంతం చేసి, మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తాయి.

బీటా కెరోటిన్ అధికంగా ఉండటం వల్ల కంటిచూపు మెరుగుపడటానికి ఇది ఎంతో మేలు చేస్తుంది.

పనసలో ఉండే కాల్షియం, ఐరన్ వంటి ముఖ్యమైన ఖనిజాలు ఎముకలను బలంగా ఉంచడమే కాకుండా, రక్తహీనత రాకుండా కాపాడతాయి.

కేవలం ఒక సాధారణ ఫలంగానే కాకుండా, బిర్యానీలు, స్నాక్స్, హెల్తీ చాక్లెట్ల రూపంలోనూ అలరిస్తున్న పనసను ఈ వేసవిలో అస్సలు మిస్ అవ్వకండి.

## అర్థరాత్రి ఐసీసీ సంచలన నిర్ణయం.




ఐసీసీ తాజాగా ఒక ఊహించని నిర్ణయం తీసుకుని క్రీడా ప్రపంచాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇప్పటివరకు పలు ప్రపంచకప్ టోర్నమెంట్లలో పాల్గొన్న కెనడా క్రికెట్ బోర్డు పై ఐసీసీ తక్షణమే అమలులోకి వచ్చేలా సస్పెన్షన్ వేటు వేసింది. ఐసీసీ సభ్యత్వ నిబంధనలను, బాధ్యతలను కెనడా క్రికెట్ బోర్డు తీవ్రంగా ఉల్లంఘించిందనే ఆరోపణల నేపథ్యంలో ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు. మే 31న అహ్మదాబాద్‌లో జరిగిన ఐసీసీ బోర్డు సమావేశంలో ఈ కీలక తీర్పు వెలువడింది.కెనడా క్రికెట్ బోర్డును సస్పెండ్ చేస్తున్నట్లు ఐసీసీ ఒక అధికారిక ప్రకటనలో స్పష్టం చేసింది. అయితే ఈ నిషేధం కేవలం అడ్మినిస్ట్రేషన్ కు మాత్రమే పరిమితం కానుంది. దీనివల్ల కెనడా దేశానికి చెందిన క్రికెట్ ఆటగాళ్లకు ఎలాంటి ఇబ్బంది కలగదు. వారు ఎప్పటిలాగే ఐసీసీ నిర్వహించే అన్ని అంతర్జాతీయ టోర్నమెంట్లలో సాధారణంగానే పాల్గొనవచ్చని ఐసీసీ భరోసా ఇచ్చింది. ఆటగాళ్ల భవిష్యత్తు, వారి ఆర్థిక ప్రయోజనాలు దెబ్బతినకుండా ఉండటం కోసం ఐసీసీ ఒక ప్రత్యేక నియంత్రణ వ్యవస్థ ద్వారా నిధులను నేరుగా అందజేయనుంది.కెనడా క్రికెట్ బోర్డుపై విధించిన ఈ నిషేధాన్ని ఎత్తివేయడానికి ఐసీసీ కొన్ని కఠినమైన షరతులను విధించింది. బోర్డులోని పరిపాలనా లోపాలను, ఆర్థిక అవకతవకలను పూర్తిగా సరిదిద్దడమే ఈ షరతుల ముఖ్య ఉద్దేశం. కెనడా బోర్డు ఈ దిశగా పనులు చేస్తోందా లేదా అని నిరంతరం గమనించడానికి, పర్యవేక్షించడానికి ఐసీసీ ఒక ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేయబోతోంది. ఆ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగానే భవిష్యత్తులో కెనడా బోర్డు పునరుద్ధరణపై నిర్ణయం తీసుకుంటారు.అహ్మదాబాద్‌లో జరిగిన ఈ ఐసీసీ మీటింగ్‌లో కెనడా నిషేధంతో పాటు మరికొన్ని చారిత్రాత్మక నిర్ణయాలు కూడా తీసుకున్నారు. సాధారణంగా టెస్ట్ మ్యాచ్‌లలో వెలుతురు తక్కువగా ఉన్నప్పుడు ఆటను ముందే ముగించేస్తుంటారు, ఇది ఫ్యాన్స్‌కు తీవ్ర నిరాశ కలిగిస్తుంది. దీనిని నివారించడం కోసం.. మ్యాచ్ సమయంలో వెలుతురు తగ్గినప్పుడు ఇరు జట్ల కెప్టెన్లు అంగీకరిస్తే గనుక, ఎరుపు రంగు బంతికి బదులుగా పింక్ బాల్ ఉపయోగించవచ్చనే సరికొత్త ప్రతిపాదనకు ఐసీసీ ఆమోదం తెలిపింది. దీనివల్ల రాబోయే రోజుల్లో సాధారణ టెస్ట్ మ్యాచ్‌లలో కూడా పింక్ బాల్ మ్యాజిక్ కనిపించనుంది.ఈ కీలక సమావేశంలో పురుషుల టీ20 వరల్డ్ కప్‌కు సంబంధించిన క్వాలిఫైయింగ్ ప్రక్రియపై కూడా చర్చలు జరిగాయి. రాబోయే ప్రపంచకప్ టోర్నీల కోసం ఒక భారీ గ్లోబల్ క్వాలిఫైయర్ టోర్నమెంట్‌ను నిర్వహించే విషయంపై ఐసీసీ సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు. దీనివల్ల అసోసియేట్ దేశాలకు ప్రపంచకప్‌కు అర్హత సాధించేందుకు మరింత సమానమైన అవకాశాలు లభిస్తాయి.

ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకూ లీగ్ క్రికెట్ (ఐపీఎల్, పీఎస్ఎల్, బిగ్ బాష్ వంటి ఫ్రాంచైజీ టోర్నీలు) విపరీతంగా పెరిగిపోతుండటంపై ఐసీసీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అంతర్జాతీయ క్రికెట్ షెడ్యూల్‌కు, ఈ ప్రైవేట్ ఫ్రాంచైజీ లీగ్‌ల షెడ్యూల్‌కు మధ్య సరైన సమతుల్యతను కాపాడటం ఎలా అనే అంశంపై ఐసీసీ దృష్టి సారించింది. లీగ్ క్రికెట్ వల్ల అంతర్జాతీయ మ్యాచులు దెబ్బతినకుండా ఉండేందుకు, దీనిపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేయడానికి ఐసీసీ ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:21-119 west ibrahimpatnam,krishna andhrapradesh 521456Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.